నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | సెప్టెంబర్ 25. 2024 | www.navatelangana.com

హేతుబద్ధీకరణ ప్రొసీడింగ్స్ ను మార్చాలి : పీఆర్టీయూ

నవాబుపేట : హేతుబద్ధీకరణ ప్రొసీడింగ్స్ ను మార్చాలని పీఆర్టీయు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపతి సింగ్ అన్నారు. మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ పీఆర్టీయూ ఇటీవలే ప్రభుత్వం జారీ చేసిన ప్రొసీడింగ్స్ నంబర్1297ఎస్ఈసీఎంఎ-1/2024.తేది 20/09/2024.పై ప్రభుత్వం పునరాలోచించి,సంఖ్యలో మార్పు చేయాలన్నారు. వేలకొద్ది పదోన్నతులతో పాఠశాల విద్యను పరిపుష్టిచేసామని భావిస్తున్న ప్రభుత్వం,ఈ విధానం వల్ల ప్రాథమిక విద్యకు తీరని నష్టం వాటిల్ల నుంది.1నుంచి 10వరకు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని కేటాయించిన ప్రభుత్వం, 11నుంచి60 వరకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులను మాత్రమే కేటాయించడం విడ్డురంగా ఉందన్నారు.ఎఫ్ఎల్ఎన్ నిర్దిష్టమైన బోధన విధానంతో విద్యార్థుల అభ్యసనా ఫలితాలను రాబట్టడానికి పెద్ద పీట వేస్తూ ఉపాధ్యాయులకుశిక్షణ ఇచ్చి బోధన వనరులను సమకూర్చి,వర్క్ బుక్ లను కూడా ఇచ్చి ప్రయోజనం ఉండదన్నారు.

హైదరాబాద్ డీలర్ల సమావేశానికి తరలి వెళ్లిన మహమ్మదాబాద్ డీలర్లు

నవతెలంగాణ - మహమ్మదాబాద్

రాష్ట్ర డీలర్ల సంఘం సమావేశానికి మంగళవారం మహమ్మదాబాద్ మండలం నుంచి ఆయా గ్రామాల డీలర్లు సమావేశానికి తరలి వెళ్లారు. రఘు,నరేందర్,గోపాల్,వెంకటేష్,చెన్నయ్య వెంకట్ రెడ్డి,రామచందర్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

మిడ్జిల్ తహసీల్దారుగా రాజు



నవతెలంగాణ -మిడ్జిల్

మిడ్జిల్ తహసీల్దారుగా రాజు మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రాజు నాయక్ మూసాపేట మండలానికి బదిలీ అయ్యారు. సందర్భంగా తహసీల్దార్ రాజు మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో సేవ చేస్తానని తెలిపారు.ప్రజల సహకా రంతో మండల సమస్యల కోసం నిరంతరం కష్టపడి పని చేస్తానని పెర్కొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవలు అద్భుతం



మహబూబ్ నగర్ : ప్రతిరోజు ఎన్ఎస్ఎస్ సేవలు ఎంతో అద్భుతంగా ఉంటున్నాయని ఎన్టీఆర్ డిగ్రీ మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్పద్మ అనురాధ అన్నారు. మంగళ వారం ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ, పీజి కళాశాల అటానమస్ ఎన్ ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వాలెంటర్లు వ్యాసరచన పోటీ ఉపన్యాస పోటీలు నిర్వహంచారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాపద్మ అనురాధ, అమీన ముంతాజ్ జహీనా మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ సేవాలు కొనియాడారు.కళాశాల ఆవరణంలో పరిశుభ్రత పాటించాలన్నారు. "స్వచ్ఛత హైసేవా కార్యక్రమంలో సమజానికి సేవలు అందిచాలన్నారు. ఉపన్యాస ,వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థినీయులు వైస్ ప్రిన్సి పాల్ డా.పద్మ అనురాధ మేడం,అమీన ముంతాజ్ జహాన్, ఉషలక్ష్మి, కిషోర్ "బహుమతులను అందించారు. ఈ కార్యక్రమం లోఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ శ్రీనివాసులు ,ఇమ్మానుయేల్ అధ్యాపకులు, వాలెంటర్లు, విద్యార్థినీయలు పాల్గొన్నారు.

బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షుడికి సన్మానం



మహబూబ్ నగర్ : బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్‌ను మంగళవారం ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ఆవరణంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విద్యార్థులు సన్మాని ంచారు. ఈసందర్భంగా డాక్టర్ యాది గిరి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి రెండు తెలుగు రాష్ట్రాల బీసీ జాగృతిసేన రాష్ట్ర అధ్యక్షస్థాయికి వెళ్లడం యువత కు స్ఫూర్తి అని కొని యాడారు.చట్టసభ లలో రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రెండు తెలుగు రాష్టాలలో చైతన్య సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.యాదగిరి, శంకర్ గౌడ్ అమృతం, విజయ్ భాస్కర్ రెడ్డి, రమేష్, చెన్నయ్య,శివ, గణేష్, అరుణ, రాధిక, జ్యోతి,మాధవి పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ కు సన్మానం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మహబూ బ్‌నగర్ వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లకు మంగళవారం వీకేర్ ఫౌండేషన్ వారు ఘనంగా సన్మాని ంచారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత రెడ్డి వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎం ప్రవీణ్ కుమార్ ,ఉపాధ్యక్షులు పులిజాల రవికిరణ్, జెంట్స్ సెక్రటరీ ఎండి రియాజ్ ,ఉద్దీన్ ,పసుల రాజు రాఘవేందర్ యాదవ్ ,సుంకన్న వడ్ల రఘు ,పసుల శ్రీకాంత్, నర్సింలు శేఖర్ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ చరిత్రంతా పోరాటాల మయమే

- ఉమ్మడి జిల్లా అధ్యక్షులు.కాలేశ్వర్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

విద్యార్థులను సామాజిక రాజకీ యంగా పురోభివృద్ది వైపు చైతన్యవంతం చేయడంలో పీడీ ఎస్‌యూ 50 ఏళ్ల కాలంలో కీలక పాత్ర వహించిందని పీడీ ఎస్‌యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఎం. కాలేశ్వర్ అన్నారు. సంఘం ఏర్పడి 50యేండ్లు అవుతున్న సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈ పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత పీడీఎస్‌యూ నాయకులు మంగళవారం ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి విజన్ కన్వెన్షనల్ హాల్ వరకు విద్యార్థి మహా ప్రదర్శన చేశారు. అనంతరం జరిగిన సభకు పీడీ ఎస్‌యూ జిల్లా అధ్యక్షులు మారుతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం కాలేశ్వర్ పి అరుణ్ కుమార్ ,మాజీ జిల్లా అధ్యక్షులు, సిహెచ్ రామచందర్ సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి రాము ఏఐపి కేస్ లిరాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూలి దోపిడీ వర్గానికి సహాయపడుతూ కులం మతం స్త్రీ,పురుష అసమానతలను నిరంతరం కాపాడుతున్న విద్యా వ్యవస్థ అశాస్త్రీయమైనదని దీనిని వ్యతిరేకిస్తూ, శ్రామిక వర్గానికి ఉపయోగపడే సైన్సును ముందుకు తీసుకెళ్లే శాస్త్రీయ విద్యా విధానం కావాలని పోరాడుతున్నదని అన్నారు. ప్రశ్నించే చైతన్యాన్ని పీడీఎస్‌యూ నేర్పిందన్నారు. పీడీఎస్‌యూ నాయకులు జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, చేరాలు, కోల శంకర్, శ్రీపాద శ్రీహరి అమరులయ్యారన్నారు.కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మధు, సంజీవ్, శివకుమార్, శ్రీకాంత్, హర్షవర్ధన్ బాలు, జీవన్, రాజు శివలిల తదితరులు పాల్గొన్నారు.

29న నంగారాభేరి మహా గర్జన

నవాబుపేట : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ఈ యుగపు సూర్యుడు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి కళాభవన్ లో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో (ఎల్ హెచ్ పిఎస్) నంగారాభేరి మహా గర్జన నిర్వహిస్తున్నట్లు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్,మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ముడావత్ రాము నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజునాయక్,కార్యనిర్వాహక అధ్యక్షులు యాదగిరి నాయక్ లు తెలిపారు.అంబేద్కర్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీ నిర్వహించి బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో భారీ మహా గర్జన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ పాల్గొననున్నారు. కావున జిల్లాలో గల గిరిజన నాయకులు,గిరిజన ఉద్యోగ,విద్యార్థి నాయకులు,సహచర ఉద్యమ నాయకులు, మహిళలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాగర్జనను విజయవంతం చేయాలని వారు కోరారు

నూతన తహశీల్దార్‌గా శ్రీనివాసులు

నవతెలంగాణ - నవాబుపేట

నవాబుపేట మండల నూతన తహశీల్దార్ గా శ్రీనివాసులు భాద్యతలు చేపట్టారు.గత రెండు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేసే తహశీల్దార్ నాన్య నాయక్ దేవరకద్ర మండలానికి బదిలీ కావడంతో దేవరకద్ర మండలం లో పనిచేసే శ్రీనివాసులు నవాబ్ పేట మండల తహశీల్దార్‌గా భాద్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సంబంధించిన సమస్యల్ని పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని సంబంధించిన సమస్యల్ని తనకు నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.

29న "హరితస్వప్నం" పుస్తకావిష్కరణ

మహబూబ్ నగర్ : పాలమూరు సాహితి ఆధ్వర్యంలో ఈ నెల 29 న పాలమూరు సాహితి అవార్డు - 23 ప్రదానోత్సవం ,"హరితస్వప్నం" పుస్తకావిష్కరణ ఉంటుందని పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలుగు సాహిత్యరంగంలో విశేషకృషి చేస్తున్న కవులకు గత 14 సంవత్సరాలుగా పాలమూరు సాహితి కవితాసంపుటాలకు పురస్కారాలను అందజేస్తున్నదన్నారు.. 2023 సంవత్సరానికి గాను ప్రముఖ కవి డాక్టర్ బాణాల శ్రీనివాసరావు రచించిన "రాత్రి సింఫని" కవితాసంపుటి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ పురస్కారం కింద శాలువా, మెమెంటోలతో పాటు రూ.5,116 నగదు బహుమతిని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈపురస్కార ప్రదానోత్సవం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ లోగల కాళోజీ హాల్ లో సెప్టెంబర్ 29 న ఉదయం పది గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, పుస్తకావిష్కర్తగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ మాజీ అధ్యక్షులు ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు విచ్చేస్తారని, జిల్లా కళాకారుల సంస్థ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది వల్లపురెడ్డి మనోహర్ రెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారన్నారు. విశిష్ట అతిథిగా ప్రముఖ విద్యావేత్త కె.లక్ష్మణ్ గౌడ్, పుస్తక పరిచయాన్ని ప్రముఖ యువకవి బోల యాదయ్య చేస్తారన్నారు.రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డి రచించిన "హరితస్వప్నం" కవితాసంపుటి పుస్తకావిష్కరణ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికికవులు, రచయితలుో పాల్గొనవలసిందిగా కోరారు.

మృగాళ్ల చెర.. మహిళలకు

రక్షణ కరువు

- పెరుగుతున్న లైంగికదాడులు
- ఆస్పత్రుల అడ్డాల్లోనే ఎక్కువ..
- ప్రయివేటు ఆస్పత్రుల్లో కాన రాని భద్రత
- హనీ ట్రాప్ ద్వారా మహిళలకు వల
- అవసరం కోసం వస్తే.. వేధింపులు
- మహిళలపై దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి : ఐద్వా

అర్ధరాత్రి ఆడవాళ్లు నిర్భయంగా ఒంటరిగా ఇంటికి చేరినప్పుడే నిజమైన స్వాతంత్ర్యమని గాంధీ నాడే చెప్పారు. కానీ నేడు ఎక్కడ చూసినా ప్రతి రోజూ అమానుష ఘటనలు జరుగుతూనే ఉన్నాయి.. మహిళా రక్షణ చట్టాలకు అక్కరకు రాకుండా పోతున్నాయి. దేశ భవిష్యతును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు మొదలుకొని ఆరోగ్యాన్ని కాపాడే వైద్యుల వరకు మహిళలను వేధిస్తున్నారు. వీటిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన పాలకులు కొన్ని చోట్ల నిందితులకే రక్షణగా ఉంటున్న పరిస్థితులున్నాయి. నగరం నడిబొడ్డున జరుగుతున్న ఘటనల పట్ల అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వస్తున్నాయి. మహిళలపై వేధింపులు, లైంగికదాడుల నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఐద్వా హెచ్చరిస్తోంది.





నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా బిజనపల్లి మండల కేంద్రంలో ఉన్న ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు వికలాంగురాలైన పారిశుధ్య కార్మికుల పట్ల అమానుషంగా ప్రవర్తించాడు. లైంగిక దాడికి ఒడిగట్టడంతో చివరకు జైలుపాలయ్యాడు. ఆ తర్వాత అతన్ని విధుల నుంచి తప్పించారు. మళ్లీ విధుల్లో చేరాలని ప్రయత్నం చేస్తున్నాడు. ప్రాణాలు కాపాడాల్సిన ఆస్పత్రుల్లోనూ అఘాయిత్యాలు జరుగుతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని న్యూ లైఫ్ ప్రయివేటు ఆస్పత్రిలోనూ దారుణం జరిగింది. వైద్యం కోసం తాడూరు యత్మతాపూర్ గ్రామానికి చెందిన స్వప్న అనే మహిళ జ్వరంతో ఆస్పత్రికి వచ్చింది. అక్కడే ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ సమీర్ దగ్గరకు ఆమె వెళ్లింది. జ్వరం వచ్చి ఆస్పత్రికి వస్తే.. "నీకు పెళ్లి అయిందా.. పిల్లలు ఎంతమంది" అని అడిగాడు. పిల్లలు కాలేదంటే.. నీకు పిల్లలు కలిగే విధంగా నేను చూస్తాను.. మా దగ్గర సమర్థులైన డాక్టర్లు ఉన్నారు.. వారికి దగ్గరగా మసలుకోవాలంటూ.. తాకరాని చోట్ల తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తించాడు. అది గమనించిన బాధితురాలి తల్లి అతన్నుంచి తప్పించుకుని కూతురుని తీసుకుని ఆస్పత్రి నుంచి వెళ్లిపోయారు. రెండో రోజు భర్తతో వచ్చి ఆస్పత్రి ముందు ధర్నా చేశారు. డాక్టర్‌ను అరెస్టు చేయాలని, ఆస్పత్రిని మూసేయాలని డీఎంఅండ్‌హెచ్ఓకు, సీఐకి వినతిపత్రం ఇచ్చారు. కొల్లాపూర్ మండల కేంద్రానికి సమీపంలో ఉన్న మొలచింతలపల్లి గ్రామానికి చెందిన ఓ చెంచు మహిళను భర్త ఎదుటనే చిత్రహింసలకు గురిచేసి మర్మాంగాలపై కిరోసిన్ పోసి అంటించిన ఘటనలో ఇప్పటికీ నిందితులను శిక్షించలేదు. ఇక వనపర్తి జిల్లా పెబ్బేర్‌లో 6 ఏండ్ల బాలికపై లైంగిక దాడి ఆరోపణలు ఉన్నాయి. సెట్టిఆత్మకూరు నుంచి గద్వాల జిల్లా కేంద్రానికి చదువుకోవడానికి ఇద్దరు బాలికలు ప్రతి రోజూ వచ్చేవారు. ఇది గమనించిన కొందరు యువకులు 10 రోజుల కిందట బైక్‌ల మీద వచ్చి గ్రామ పొలిమెరలో వారిని కిడ్నాప్ చేశారు. శివారులోని ఓ గదిలో బంధించి రెండ్రోజులు లైంగికదాడి చేశారు. నిందితుల్లో వడ్డె తిరుమలేష్, పిల్లి రంజిత్, గోరి గోపాల్, తెలుగు నరేష్, నర్సింహ, వడ్ల అభిషేక్‌లున్నారు. ఐద్వా ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు చేయడంతో పోలీసులు నిందితులపై పోక్సో కేసు నమోదు చేసి.. అరెస్టు చేశారు. హనీ ట్రాక్ పేరుతో మహిళలను లోబర్చుకుని బ్లాక్‌మెయిల్‌కు పాల్పడిన ఘటనలు గద్వాల జిల్లాలో అనేకం ఉన్నాయి. ఫోన్ వాట్సప్, ఫేస్‌బుక్ ద్వారా ఇ-మెయిల్ పంపడం, వీడియో కాల్ చేయడం ద్వారా మహిళల ముఖాలకు నగ్నంగా ఉండే శరీరాలను అమర్చుతారు. దీంతో వీరిని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయడం, పెండ్లి చేసుకోవాలని బలవంతం చేయడం నిరాకరిస్తే.. బయటకు ఈ ఫొటోలు పంపిస్తామని బెదిరించడం చేస్తున్నారు. ఇలా 300 మంది మహిళలు మోసపోయారు. వీరంతా ఎస్పీ, డీజీపీకి ఫిర్యాదు చేశారు. అయినా అలాంటి ఘటనలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. గతంలో బాలనగర్ మండలం తిరుమలగిరిలో 16 ఏండ్ల బాలికపై హత్యాచారం జరిగింది. జడ్చర్ల మండల పరిధిలో 10 తరగతి చదువుతున్న గిరిజన బాలికపై సామూహిక లైంగిక జరగడంతో అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నది. నిత్యం ఇటువంటి ఘటనలు జిల్లాలో ఎక్కడో ఒక దగ్గర జరుగుతూనే ఉన్నాయి. కొంతమంది పైరవీకారులు కేసులను నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఎస్సీ ఎస్టీ కేసులు అయితే విచారణ పేరుతో కాలయాపన చేసి సాక్షులను తారుమారు చేస్తున్నారు. రాజీకి రాకుండా పిటీ కేసు పెట్టి బెయిల్ ఇస్తున్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా.. కేసులను త్వరగా విచారించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

నిర్భయ కేసు నమోదు చేశాం..

బాధితురాలు స్వప్న ఫిర్యాదు మేరకు న్యూలైఫ్ ఆస్పత్రి ఆర్ఎంపీ డాక్టర్ సమీర్‌పై నిర్భయ కేసు నమోదు చేశాం. ఇటువంటి ఘటనలు ఎక్కడ జరిగినా పోలీసులు వెంటనే స్పందిస్తారు. మీ దృష్టికి వస్తే... నిజాలు చెప్పి న్యాయం పొందండి. లైంగికదాడులపై కఠినంగా వ్యవహరిస్తాం.. చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

సీఐ హన్మంత్, నాగర్‌కర్నూల్ జిల్లా

దుండగులను కఠినంగా శిక్షించాలి



స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా నేటికీ మహిళ స్వతంత్ర్యంగా తిరిగే పరస్థితులు లేవు. బాలికలను భయ భ్రాం తులకు గురిచేస్తున్నారు. హనీ ట్రాక్ పేరుతో బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. ఘటనలు జరిగితే చర్యలు తీసు కోవాల్సిన పోలీసు యంత్రాంగం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. దీంతో మహిళలు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా పోలీసులు వెంటనే స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలి. పోక్సో వంటి కఠిన చర్యల ద్వారా హత్యలు, లైంగికదాడులను అరికట్టాలి.

నర్మద, ఐద్వా గద్వాల జిల్లా కార్యదర్శి



28 లోపు ఓటరు జాబితాను పూర్తి చేయండి : కలెక్టర్



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన కార్యక్రమాన్ని ఈనెల 28 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళ వారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఓటరు జాబితా ప్రత్యేక సవరణకు ముందస్తుగా చేపట్టే ప్రీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి పరిశీలన, పట్టభద్రుల ,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పై హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే విషయంపై అధికారులతో సమీక్షించారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం ఫారం -6,7,8 లను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. ఓటరు జాబితా పరిశీలనలో భాగం గా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కార్యక్రమం పక్కగా నిర్వహించాలన్నారు. ఈ నెల 28 లోగా ఈ కార్యక్రమం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ,తదితర అంశాలపై సమీక్షించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రీ రివిజన్ లో భాగంగా చేపట్టిన ఇంటింటి పరిశీలన కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని, ఫారం 6, 7, 8 లను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల ప్రింటింగ్ కై ఇప్పటి వరకు మూడు జిల్లాల నుండి మాత్రమే అప్డేట్ వివరాలు వచ్చాయని, తక్కిన అన్ని జిల్లాలు తక్షణమే సెప్టెంబర్ 24 వరకు అప్డేట్ వివరాలు పంపించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా బీఎల్వోలు నూటికి నూరు శాతం పోలింగ్ కేంద్రాలను, పోలింగ్ కేంద్రాల లొకేషన్లను పరిశీలించి ఫోటోలతో సహా అప్లోడ్ చేయాలని తెలిపారు. పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈనెల 30న పబ్లిక్ నోటీసు జారీ చేయడం జరుగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈఆర్ఓల నియామకంపై సవరించిన ప్రతిపాదనలు పంపాల్సి ఉంటే తక్షణమే పంపిం చాలని జిల్లా కలెక్టర్లతో కోరారు. ఫారం 6,7,8 లకు సంబంధించి నోటిస్ పీరియడ్ పూర్తయి ఉంటే తక్షణమే వాటిని పరిష్కరించాలని, ఓటరు జాబితా పై ఇంటింటి పరిశీలన తర్వాత కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తక్షణమే పంపించాలని ఆదేశించారు.హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం అధికారులు పాల్గొనగా, జిల్లా నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ . ఎస్ మోహన్‌రావు ఆర్డీఓ నవీన్ మహబూబ్‌నగర్ పట్టణతహసిల్దార్ సుందర్ రాజు, పాల్గొన్నారు.

వరద బాధితులకి రెడ్ క్రాస్ సొసైటీ సహాయం

- సర్కుల వాహనానికి జెండా ఊపిన కలెక్టర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సూర్యాపేట వరద బాధితులకు మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సొసైటీ .నిత్యవసర సరుకుల పంపిణీ సహాయం అందించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో సూర్యపేట వరద బాధితులకు ఫ్యామిలీ కిట్లు. ఇతర సామాగ్రి వాహనాలను జిల్లా కలెక్టర్ జండా ఊపి పంపించారు. మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సూర్యపేట వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సూచనల మేరకు గత కొన్ని వారాల గా కురుస్తున్న వర్షాల కారణంగా సూర్యాపేట జిల్లా వరద బాధిత గ్రామాలకు రూ.4 లక్షలు రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ 2,00,000 (రెండు లక్ష లు)విలువైన వస్తు సామాగ్రి .జిల్లా రెడ్ క్రాస్ సంస్థ. 2,00,000 (రెండు లక్షలు)విలువైన వస్తు సామాగ్రి. చీరలు దుప్పట్లు, బకెట్లు. ఫ్యామిలీ కిట్లు. టవల్స్.ప్లేట్లు. గ్లాసులు.బ్లాంకెట్స్. వస్తు సామాగ్రిని జిల్లా కలెక్టర్ విజయేంద్ర మేడం జెండా ఊపి ప్రారం భించారు. విపత్తు సమయంలో ఇలాంటి కార్యక్ర మాలు చేపడుతున్నటువంటి మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సొసైటీని కలెక్టర్ అభినందిం చారు. రెడ్ క్రాస్ చైర్మన్ లైన్ నటరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో జిల్లా కలెక్టర్ సూచనల మేరకు సూర్యపేట వరద బాధితులకు మా వంతు సహాయాన్ని అందిస్తున్నాం. ఇలాంటి కార్యక్రమాలు మా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులందరి సహకారంతో ముందుకు పోతున్నామని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్టేట్ ఎంసీ మెంబర్. రమణయ్య .రెడ్ క్రాస్ కోశాధికారి జగపతిరావు . ఎంసీ మెంబర్ బబుల్ రెడ్డి, రెడ్ క్రాస్ మేనేజర్ నరసింహ. ఎన్టీఆర్ ఉమెన్ కాలేజ్ వాలంటీర్స్. ఎంవీఎస్ కాలేజ్ వాలం టీర్స్. రెడ్ క్రాస్ సిబ్బంది ఆంజనేయ గౌడ్ .రవి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే



మహబూబ్‌నగర్ : వర్షా లకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో చాలా చోట్ల నీరు రావడంతో పాటు గా కొత్త చెరువు అలుగు పారడంతో దానిపై మంగళవారం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.వెంటనే మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మరియు ఇతర అధికారులతో మాట్లాడి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా, నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉంటూ వారికి సహాయం చేయాలన్నారు.అవసరమైన చోట ప్రజ లను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ఎమ్మెల్యే గారి ఆదేశానుసారం డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుంచే మహబూబ్ నగర్ కొత్త చెరువు దగ్గర మున్సిపల్ చైర్మన్, కమిషనర్, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అలుగు పారుతున్న నీటిని జెసీబీతో లోతట్టు ప్రాంతాలకు తరలిం చారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ జాగ్రత్తగా ఉండాలని సందేశాలు పంపించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మడుగు నాగరాజు, మడుగు శంకర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై సురక్ష కళాబృందం అవగాహన

బాలానగర్ : మహబూబ్ నగర్ జిల్లా, రాజాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని రంగారెడ్డి గూడ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సురక్ష పోలీసు కళాబృందం మానవ అక్రమ రవాణా నిరోధక విభాగ వారి సంయుక్త సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని పోలీసు కళా బృందం సభ్యులు పాటలు, మాటలతో విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలు, గిఫ్ట్ లు వచ్చాయన్నారు. సైబర్ మోసం అని తెలుసుకోండి. ఇంటర్నెట్లో ఓటీపీ నంబర్ గానీ బ్యాంక్ కార్డ్స్ నంబర్ గానీ ఎవరికీ పంపవద్దని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి లేదా మహబూబ్ నగర్ జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కి లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో రాజాపూర్ పోలీస్ స్టేషన్ నుంచి హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ ,పోలీసు కళా బృందం సభ్యులు డి.రాములు, బి.జగదీష్, కె.శ్రీనివాస్, శివరాములు, షీ టీం సభ్యుడు రఘువరణ్, ఏ.హెచ్.టి.యు సభ్యుడు వరప్రసాద్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రఘునందన్ విద్యార్థులు పాల్గొన్నారు.



డీకేసి 599 పత్తి విత్తనాలతోనే అధిక దిగుబడి:ఏజీఎం



నవ తెలంగాణ- మిడ్జిల్

డీకేసి 599 పత్తి విత్తనాలతోనే అధిక దిగుబడి వస్తుందని రైతులు రైతులు నాణ్యమైన విత్తనాలు వాడితే లాభాలు కూడా అధికంగా వస్తాయని ఏజీఎం రాజారెడ్డి అన్నారు. మంగళ వారం మండలంలోని బైరంపల్లి గ్రామంలో రైతు బీరయ్య వ్యవసాయ పొలంలో శాంభవి విత్తన కంపెనీ ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీగా రైతు లు వచ్చి వేపుగా పెరిగిన పత్తి చేను, పత్తి కాయలను ,పూతను పరిశీ లించారు.ప్రభుత్వం గుర్తించిన విత్తనాలనే రైతులు వేసుకోవాలని సూచి ంచారు. రాజు ,నాగరాజు, గోపీకృష్ణ, రైతులు కాడయ్య, శివ బీరయ్య, నరసింహ, వెంకటయ్య, పాల్గొన్నారు.

పేద పిల్లల విద్య అభివృద్ధేఎమ్మెల్యే లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి



మిడ్జిల్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద పిల్లల విద్య అభివృద్యే జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మల్లాపూర్‌లోని పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సొంతం డబ్బులతో ఏర్పాటు చేసిన బూట్లను స్థానిక కాంగ్రెస్ నాయకులకు కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మిడ్జిల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, సాయిలు, మల్లికార్జున రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు నాయక్, రాములు, బాలయ్య ఆదాము, ఉస్మాన్, పర్వతాలు, పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లో పోషణ మాసం



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల ఉడిత్యాల గ్రామంలో అంగన్వాడీ టీచర్ మంగమ్మ ఆధ్వర్యంలో మంగళవారం అంగన్వాడి సెంటర్ పోషణ మాసం కార్యక్రమం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నపిల్లలకు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జడ్చర్ల ఐసీడీఎస్సి సూపర్వైజర్ రాజ్యలక్ష్మి హాజరై పలు అంశాల గురించి చర్చించారు. కార్యక్రమంలో రేణుక, లతా గ్రామ మహిళలు పాల్గొన్నారు.

చెరువులో మునిగి వ్యక్తి మృతి

నవాబుపేట : చేపల కోసం వెళ్లిన వ్యక్తి చెరువులో మునిగి మృతి చెందిన సంఘటన గురుకుంట చెరువులో చోటు చేసుకుంది.సంఘటన వివరాలు ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం కొందుర్గు మండలం తంగెలపల్లి గ్రామానికి చెందిన చెక్కల ఆంజనేయులు (35). అదే గ్రామానికి చెందిన కమ్మరి బ్రహ్మయ్య ఇద్దరు కలిసి సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో గురుకుంట చెరువులో చేపల కోసం పోయారు. చేపలు పడుతుండగా ఆంజనేయులు కాలు జరింది.దీంతో మునిగిపోయారు.అది గమనించిన కమ్మరి బ్రహ్మయ్య చూసి ఆంజనేయులు భార్య మంగమ్మకు సమాచారం అందించారు. వెంటనే అతని భార్య మంగమ్మ గ్రామస్తులు బంధువులు అక్కడికి వెళ్లి గాలింపు చర్యలు చేపట్టారు. ఆంజనేయులు మృతదేహాన్ని బయటికి తీశారు. అతని భార్య మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

ఘనంగా జాతీయ సేవాపథక దినోత్సవం



జడ్చర్ల : ఘనంగా జాతీయ సేవా పథక దినో త్సవం స్థానిక డా. బూర్గుల రామ కృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలో జాతీయ సేవా పథక దినోత్సవాన్ని అ కళాశాల ప్రిన్సిపిల్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రాంగణం లో ఉన్న ప్లాస్టిక్ ను సేకరించి దాన్ని మున్సిపాలిటీ వారికి అందజేశారు.అనంతరం కళాశాలలోని సెమినార్ హాల్ నందు సమావేశం నిర్వహించారు.ముందుగా ఉపన్యాస,వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు.

తప్పులులేని ఓటర్ జాబితా తయారు చేయాలి: కలెక్టర్

నవతెలంగాణ-వనపర్తి రూరల్

తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు స్పెషల్ సమ్మరీ కింద ఇంటింటి సర్వే పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి బూత్ లెవల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సి.సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరు జాబితాపై పలు సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ అధికారి ఉండాలని, ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించి కొత్త ఓటర్ల నుంచి ఫారం 6 తీసుకోవాలని, మరణించిన, శాశ్వతంగా తరలిపోయిన వారి వివరాలు ఫారం 8 లేదా 7 లో తీసుకోవాలని ఆయన సూచించారు. కొత్త ఓటర్ల ఎపిక్ కార్డులు ప్రింటింగ్ నిమిత్తం వివరాలు ఎప్పటికప్పుడు పంపించాలని ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఎం.నగేష్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించి ఓటర్ల వివరాలు సేకరించాలని ఆదేశించారు. మరణించిన లేదా శాశ్వతంగా తరలిపోయిన వారి పేర్లు జాబితా నుండి తొలగించేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆర్డీఓను ఆదేశించారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా ఉండేందుకు తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాల ని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ పద్మావతి, ఈ సెక్షన్ సూపరింటెం డెంట్ కిషన్‌నాయక్, ఈడీఎం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకున్న సరళాసాగర్ సైఫన్లు

నవతెలంగాణ -మదనాపురం



మదనాపురం మండలంలోని శంకరమ్మ పేట గ్రామంలోని సరళా సాగర్ ప్రాజెక్టు సైఫన్లు మంగళవారం తెరుచుకున్నాయి. పెద్దవాగు నుంచి వస్తున్న వరద ఉధృతితో సరళాసాగర్ ప్రాజెక్టులో నీటి మట్టం పెరగడంతో మానవ ప్రమేయం లేకుండా రెండు ఉడ్స్, ఒక ప్రైమరీ సైఫాన్ ద్వారా నీరు దిగువకు విడుదల అవుతోందని జేఈ రనీల్ రెడ్డి తెలిపారు. సైఫన్ల ద్వారా విడుదలైన నీరు దిగువన ఉన్న రామన్‌పాడ్ జలాశయంలోకి చేరుతుందని ఆయన తెలిపారు.

విద్యారంగ సమస్యల
పరిష్కారం కోసం కదం తొక్కుదాం

• ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, ఉపాధ్యక్షుడు మెగిలి



పోస్టర్ విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగా సమస్యల పరిష్కారం కోసం కదం తొక్కుదామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలోని నివేదిత డిగ్రీ కళాశాలలో హలో విద్యార్థి, చలో హైదరాబాద్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర జరిగే విద్యార్థి మహాధర్నను జయప్రదం చేయాలని కోరారు. మహాధర్నాకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.8.245 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచాలని, ప్రతినెల డైట్ బిల్లులు చెల్లించాలన్నారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, వసతిగృహాల విలీనం మూసివేతలను ఆపాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, రెగ్యులర్ ఎంఈఓ, డీఈఓ పో స్టులను భర్తీ చేస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాల్లోని సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజు నియంత్రణను చట్టం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజవర్ధన్, శ్రీకాంత్, మండల కార్యదర్శి మొగిలి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శుద్ధమైన నీరు అందించాలి

• మిషన్ భగీరథ ఈఈ మేఘారెడ్డి



మిషన్ భగీరథ ఈఈని సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది

నవతెలంగాణ- మదనాపురం

గ్రామీణ ప్రాంతాలకు వదిలే నీరు నాణ్యతవంతంగా ఉండేటట్లు కృషి చేయాలని మిషన్ భగీరథ ఈఈ మేఘారెడ్డి అన్నారు. కొత్తకోట మండలంలోని 22 గ్రామ పంచాయతీల వాటర్ మ్యాన్‌లకు మంగళవారం మిషన్ భగీరథ ద్వారా అందించే నీటి వసతిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ నీటి నాణ్యతతో పాటు వాటి సంరక్షణ కూడా బాగుండాలన్నారు. ఎలక్ట్రికల్ బోర్లు, పంప్‌సెట్ల నిర్వహణపై అవగాహన ఉండాలన్నారు. నాలుగు రోజుల పాటు నిర్వహించే శిక్షణలో మొదటి రోజు నీటి సంరక్షణ, రెండవ రోజు ఎలక్ట్రికల్ బోర్లు, పంప్ సెట్ల నిర్వహణ, మూడవ రోజు చేతి పంపుల రిపేర్, నాలుగవ రోజు ప్లంబింగ్ పనులపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణకు వాటర్‌మెన్లు అందరూ పాల్గొని మెళకువలు నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఈ జైపాల్ రెడ్డి, ఏఈఈ శివానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్, ల్యాబ్ టెక్నీషియన్లు అంజి, మహేష్, అశోక్, ప్రవీణ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమాలు నిర్వహించండి

• ఎన్సీడీ ప్రోగ్రాం జిల్లా అధికారి రామచంద్రరావు



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ రామచంద్రరావు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

టొబాకో నియంత్రణపై అన్ని ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్రరావు అన్నారు. జాతీయ టొబాకో నియంత్రణ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 23 వరకు నిర్వహించనున్న అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో టొబాకోఫ్రీ యూత్ క్యాంపెయిన్ 2.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని సిబ్బందికి సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో మరియు అన్ని విద్యాసంస్థల్లో అవగాహన సమావేశాలు నిర్వహించి టొబాకో వలన వచ్చే నష్టాలను వివరించి యువత దాని బారిన పడకుండా చూడాలన్నారు విద్యాసంస్థల పరిధిలో 100 మీటర్ల పరిధిలో ధూమపానం నిషేధమని, బహిరంగ ధూమపానం చట్ట వ్యతిరేకమని, అందుకు జరిమానా మరియు శిక్ష అనుభవించాల్సి వస్తుందని అందరికీ తెలియపరచాలన్నారు. 60 రోజులపాటు నిర్వహించే ఈ అవగాహన కార్యక్రమాల్లో అన్ని గ్రామాలు, తండాల్లోని పాఠశాలలు, కళాశాలలో పొగాకు వల్ల వచ్చే క్షయ, క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. అన్ని గ్రామాలను టొబాకో ఫ్రీ గ్రామాలుగా నిర్ధారించి ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుందని అందుకు అధికారులు, ప్రజా ప్రతి నిధులు, ప్రజలు సహకరించాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్షుద్ర పూజలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని తూముకుంట జడ్పీహెచ్ఎస్ ఆవరణలో క్షుద్ర పూజలు చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలంటూ మంగళవారం గ్రామస్తులు, ప్రధానోపాధ్యాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ఆదివారం రాత్రి గుర్తు తెలియన వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారన్నారు. దీంతో విద్యార్థులు, తల్లి దండ్రులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి వహీద్, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. క్షుద్ర పూజలు చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి



చైర్‌పర్సన్ ప్రమోదినికి బొకే అందజేస్తున్న ఎమ్మెల్యే, మార్కెట్ అధికారులు

• అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్ భారీ అవినీతి
• పెద్ద జీతగాడిలా పని చేస్తా ఎమ్మెల్యే మెఘారెడ్డి
• అట్టహాసంగా మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం
• ఎమెల్యే సమక్షంలో బాధ్యతలు స్వీకరించిన చైర్‌పర్సన్ గౌని ప్రమోదిని

నవతెలంగాణ-పెబ్బేరు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. హట్టహాసంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డప్పు వాయిద్యాలు, బాణాసంచ కాలుస్తూ ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి వ్యవసాయ మర్కెట్ యార్డుకు భారీ ర్యాలీగా వెళ్లారు. మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులతో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో భారీ అవినీతికి పాల్పడిందని, 2014లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 69 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పజెప్పితే బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో సుమారు రూ.6.80 లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు. అలంపూర్ మొదలుకొని పెబ్బేరు, ఆదిలాబాద్ వరకు గత పాలకులు అక్రమంగా భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. రైతు రుణమాఫీపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. రూ.లక్ష రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందని విమర్శించారు. ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. పెబ్బేరు మార్కెట్ యార్డును ఎన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. రైతులు పండించిన వరి దాన్యానికి రూ.500 బోనస్‌గా ఇవ్వబోతున్నామన్నారు. మార్కెట్ నూతన పాలక వర్గం రైతుల పక్షాన పనిచేసి ప్రభుత్వానికి పేరు తేవాలని సూచించారు. తనను ఇంత గా అభిమానిస్తున్న పెబ్బేరు మండల ప్రజలను గుండెల్లో పెట్టి చూసుకుంటానని, పెబ్బేరుకు పెద్ద జీతగడిలా పనిచే స్తానన్నారు. కబ్జాకు గురైన పెబ్బేరు సంత స్థలాన్ని తన తల తాకట్టు పెట్టైనా 30.19 ఎకరాల భూమికి కంపౌండ్‌వాల్ ఏర్పాటు చేసి మున్సిపాలిటీకి అప్పగిస్తానన్నారు. రైతు బీమా, రైతు భరోసా పథకాలను పక్కాగా అమలు చేసి రైతు శ్రేయస్సు ప్రభుత్వ శ్రేయస్సుగా నిలిపేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందన్నారు. గాంధీ జయంతి నుంచి రాష్ట్రంలోని ప్రజలందరికీ డిజిటల్ రేషన్ కార్డులు అందజేసి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించే తొమ్మిది రకాల రేషన్ సరుకులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కొంతమంది బీఆర్ఎస్ నాయకులు పనిలేక పాత పనులకు శంకుస్థా పనలు చేస్తున్నారని విమర్శిస్తున్నారని 2009లో ప్రారంభించిన కల్వకుర్తి ఎత్తిపోతలకు అక్కడక్కడ బొక్కలు పెట్టి తామే సాగు నీరందించామని ప్రగల్భాలు పలికే వీరు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇండ్లులేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు త్వరలోనే అందుతాయన్నారు. పెబ్బేర్ పట్టణంలోని ప్రతి వార్డును అన్ని విధాలఅభివృద్ధి చేస్తామని, అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు తను ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. పెబ్బేరు ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎల్లవేళలా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీని వాస్‌గౌడ్, పెబ్బేరు మార్కెట్ చైర్‌పర్సన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ విజయ వర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు, మార్కెట్ సెక్రెటరీ అనిల్ కుమార్, జిల్లా అధికారులు, మున్సి పల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, శ్రీరంగాపూర్ విండో అధ్యక్షుడు జగన్నాథం నాయుడు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్‌సాగర్, సురేందర్‌గౌడ్ రవీందర్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, రాములు, భాను ప్రకాష్‌రెడ్డి, షకీల్, కే.వెంకటన్న గౌడ్, పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెఘారెడ్డి



ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన జనం

మద్యం షాప్‌ను మార్చాలంటూ కేవీపీఎస్ నాయకుల ధర్నా

నవతెలంగాణ -ఆత్మకూర్



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కేవీపీఎస్ నాయకులు

అమరచింత పట్టణంలో ప్రధాన రహదారిపై ఉన్న వైన్ షాపును మార్చాలంటూ కేవీపీఎస్ నాయకులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యామ్ సుందర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.అజయ్ మాట్లాడుతూ అమరచింతలోని ప్రధాన రహదారి ప్రక్కన వైన్‌షాపు ఉండడంతో రోజు నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వైన్‌షాపు వల్ల అటుగా ప్రయాణించే ప్రయాణికులకు కూడా తీవ్ర ఆటంకంగా మారిందన్నారు. పక్కనే పెట్రోల్ బంక్ చికెన్, మటన్, చేపల దుకాణాలు ఉండ డంతో నిత్యం రద్దీగా ఉండడంతో ప్రమాదాలు అధికమౌతున్నాయన్నారు. వైన్‌షాపును అక్కడి నుంచి తరలించాలంటూ పట్టణంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టి తాహసీ ల్దార్‌కు అందజేశామన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి వైన్ షాపును వేరే ప్రాంతానికి మార్చాలని లేకుంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు అరుణ్, నేపోల్, వినోద్, మహమూద్, యుగేందర్, టాంకి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను విడనాడాలి

• జేవీవీ ఎడ్యుకేషన్ వింగ్ రాష్ట్ర కన్వీనర్ వెంకటేశ్వరరావు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జేవీవీ నాయకులు

నవతెలంగాణ-వీపనగండ్ల

మూఢనమ్మకాలను విడనాడాలని జేవీవీ ఎడ్యుకేషన్ వింగ్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. మండలంలోని తూముకుంట గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో క్షుద్ర పూజలు చేసిన సంఘటను తెలుసుకొని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర, జిల్లా సభ్యులు మంగళవారం పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేందర్ మాట్లాడు తూ పాఠశాలలో జరిగిన ఘటనపై విద్యార్థులు భయ భ్రాంతులకు గురికాకూడదని ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కంప్యూటర్ యుగంలో మూఢనమ్మకాలు, మూఢవిశ్వాసాలను వీడ నాడాలన్నారు ఇలాంటి సంఘటనలు ఎన్ని వచ్చినా వాటిని ఎదుర్కొనే శక్తి ఉండాలన్నారు. ఏకాగ్రతతో చదివితే ప్రతి విషయాన్ని, సబ్జెక్టును క్షుణ్ణంగా అవగాహన చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జేవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్, వెంకటరమణ, రాష్ట్ర కార్యదర్శిరవి, జిల్లా కార్యదర్శి నాగశేషి, జిల్లా కోశాధికారి, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

• మండల వైద్యాధికారి రాజశేఖర్

నవతెలంగాణ-వీపనగండ్ల



మాట్లాడుతున్న డాక్టర్ రాజశేఖర్

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ విద్యార్థులకు సూచించాడు. మండల పరిధిలోని కల్వరాల హైస్కూల్‌లో మంగళ వారం పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక వైద్య కేంద్రం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను ఆగం చేసుకోవద్దని, కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గణిత సబ్జెక్టుపై ఆసక్తి పెంచాలి

నవతెలంగాణ-వీపనగండ్ల



గణిత సబ్జెక్టుపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని తూముకుంట గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం గణిత సబ్జెక్టుపై కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తి సామర్థ్యాలను మెరుగు పరుచుకుంటూ గణితం మీద విద్యార్థులకు మక్కువ పెంచుకునేలా బోధన చేయాలని, సులభ రీతిలో విద్యార్థులకు అర్థమయ్యేలా టీచింగ్, లర్నింగ్ మెటీరియల్ తయారు చేసుకొని బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అర్జున్ నాయక్ సీఆర్పీ నాగరాజు, వీపనగండ్ల, చిన్నంబాయి, పాన్‌గల్ మండలాల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ- పెబ్బేరు

శ్రీరంగపురం మండలంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లీ, కూతురు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి మంగళవారం నాగరాల గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. చిన్నారుల విద్యాభ్యాసం, ఇందిరమ్మ ఇల్లు, కుటుంబానికి కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేయిస్తామని బాధిత కు టుంబ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.20వేలు అందజేశారు. ఆయన వెంట శ్రీరంగపురం, పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

దళిత జర్నలిస్టు ఫోరం కరపత్రాలు ఆవిష్కరణ

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈనెల 27న జరిగే దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర చైతన్య సభ కరపత్రాలను మంగళవారం పెబ్బేరు మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులు, దళిత జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, మార్కెట్ డైరెక్టర్లు, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు గోరేటి రమేష్, విజయ్, పెబ్బేరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్, దళిత జర్నలిస్టు ఫోరం ఉమ్మడి మండలం అధ్యక్షుడు గాడిమూడి మన్యం, జర్నలిస్టులు నజీర్, అబ్దుల్ హుస్సేన్, పెద్ది బాలరాజు, అతిఖ్ పాషా, నందీశ్వర్, ఎం.రాములు, వై.రాములు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షంతో నిలిచిన రాకపోకలు



నవతెలంగాణ-పెబ్బేరు

మండలంలో సోమవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలకు పెబ్బేరు కొల్లాపూర్ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. శ్రీరంగాపురం మండలం వెంకటాపూర్, షేర్ పల్లె గ్రామాల సమీపంలో రహదారి పై వంతెనలు తెగిపో వడంతో వాహనాలను అధికారులు నిలిపివేశారు.

పాఠశాలల సందర్శన

నవతెలంగాణ- పాన్‌గల్

పాన్‌గల్ మండలంలోని మాధవరావుపల్లి, శాఖపూర్, కదిరేపాడ్ ప్రాథమిక పాఠశాలలను మంగళవారం మండల విద్యాధికారి జయ శంకర్ ప్రార్థన సమయంలో సందర్శించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం పరిశీలించారు. అనంతరం తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రగతిని పరిశీలించి విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-వీపనగండ్ల

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులకు సూచించారు. మంగళవారం వీపనగండ్ల మండలంలోని సంగినేనిపల్లి, నాగర్లబండ తండాలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు శ్యాంసుందర్, రాజునాయక్ ఇంటింటికి తిరిగి పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండటం వల్ల ఈగలు, దోమలు వ్యాప్తి చెంది మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రభలుతాయన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులతో మురుగు నీరు నిల్వ ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత



నవతెలంగాణ- మదనాపురం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆపార్టీ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న అన్నారు. మండలంలోని దంతనూర్ గ్రామంలో ఇటీవల పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన శ్రీరాములు, ఎంపీడబ్ల్యూ అమ్మపల్లి రాములును గ్రామ నాయకులతో కలిసి మంగళవారం ఘనంగా సత్కరించారు. అనంతరం స్థానిక అధికారుల చేతుల మీదుగా గ్రామంలో అర్హులైన మహిళలకు రూ.500 లకే సిలిండర్ మంజూరు ధ్రువ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పర వెంకటన్న,గుగ్గిల్ల రాములు,కృష్ణయ్య,గ్రామ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

ఎరుకల అభ్యున్నతికి ప్రభుత్వపరంగా కృషి చేయాలి

- నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొడ్ల రాజు

నవతెలంగాణ-అచ్చంపేట

అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న ఎరుకల అభ్యున్నతికి ప్రభుత్వపరంగా కృషి చేయాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, లింగాల మండల కాంగ్రెస్ నాయకులు ఉల్లంగొడ్ల రాజు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం హైదరాబాదులోని ప్రజాభవన్‌లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఏకలవ్య కార్పొరేషన్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికే కృషిచేసిన వారికే అప్పగించాలని, ఎరుకల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనక పాటు తనానికి గురైన ఎరుకల లబ్ధి చేకూర్చే విధంగా తోడ్పాటు అందించాలని, కులవృత్తులనే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఎరుకల అభివృద్ధికి, అభ్యున్న తికి దోహదపడాలన్నారు. ఏకలవ్య (ఎరుకల) కార్పొరేషన్ 500 కోట్లతో ఏర్పాటు చేసి, ఏరుకుల కాంగ్రెస్ నాయకులను చైర్మన్‌గా నియమించాలన్నారు. నామినేటెడ్ పోస్టులో ఏరుకుల కాంగ్రెస్ పార్టీ వారికీ మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఏరుకుల వారికీ మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏకలవ్య ఎరుకల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించడమే లక్ష్యం

- ప్రధానమంత్రి కౌశల్ కేంద్రం మేనేజర్ కల్పన

నవతెలంగాణ-అచ్చంపేట

నిరుద్యోగులకు శిక్షణతో పాటు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పట్టణంలోని పీఎంకేకే కేంద్రం పనిచేస్తుందని ప్రధానమంత్రి కౌశల్ కేంద్రం మేనేజర్ కల్పన తెలిపారు. మంగళవారం ఆమె నవతెలంగాణతో మాట్లాడారు.మధ్యలో చదువు మానేసిన యువతీ, యువకులు 18 నుంచి 35ఏళ్ల వారు శిక్షణ పొందవచ్చన్నారు. కంప్యూటర్ డేటా ఎంట్రీ,టైలరింగ్, మగ్గం వర్క్‌లపై శిక్షణతో పాటు, శిక్షణ పూర్తి చేసిన వారికి వివిధ కంపెనీలలో ఉపాధి కల్పిస్తామన్నారు.ఆసక్తి గలవారు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకొని స్థానికంగా ఉన్న కేంద్రంలో అడ్మిషన్ కావాలన్నారు. పూర్తిగా ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. నిరుద్యోగులు ప్రధానమంత్రి కౌశల్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం 80 మంది మహిళలు మగ్గం వర్క్‌పై 60 రోజులు శిక్షణ పూర్తి పొందారని, వారికి మరో 60 రోజులపాటు టైలరింగ్‌పై శిక్షణ మంగళవారం ప్రారంభించినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో శిక్షణ పొందిన వారికి జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ నుండి స్కిల్ డెవలప్‌మెంట్ సర్టిఫికెట్లు ఇస్తామని తెలిపారు.

పొగాకు ఉత్పత్తుల నియంత్రణపై అవగాహన

నవతెలంగాణ-కందనూలు

కస్తూర్బా పాఠశాల నాగనుల్‌లో జాతీయ పొగాకు నియంత్రణలో భాగంగా నేషనల్ టొబాకో యూత్ ఫ్రీ క్యాంపెయిన్‌ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం నుండి 60 రోజులపాటు జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలో యువతను భాగస్వామ్యం చేస్తూ పొగాకు ఉత్పత్తుల నియంత్రణపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఉప వైద్యాధికారి డాక్టర్ వెంకటదాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్, డీపీఓ రేణయ్య, వైద్యాధికారి నారాయణస్వామి, సూపర్వైజర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కందనూలు

విద్యతోపాటు క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలగడమే కాకుండా శరీర ధృఢత్వం ఏర్పడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండలస్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యతోపాటు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. విద్యార్థులు క్రీడలలో రాణించి నియోజకవర్గం పేరు ప్రతిష్టలను జాతీయస్థాయిలో తీసుకురావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని, అందుకు కావాల్సిన అవసరాలను తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనేక మంది క్రీడాకారులు క్రీడలలో రాణించి సేవా కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ప్రతిభ చాటాలని కోరారు.

కేవీకే వ్యవసాయ ప్రదర్శన భవనం ప్రారంభం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో మెట్ట ప్రాంతానికి అనువైన సమగ్ర వ్యవసాయ ప్రదర్శనపై శిక్షణ నిర్వహించారు. డాక్టర్ షేక్ ఎన్ మీరా డైరెక్టర్ అటారిజోన్-10 మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో సన్నా చిన్నకారు రైతులు సమగ్ర వ్యవసాయం పద్ధతులు పాటించినట్లయితే అధిక ఆదాయం పొంది వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకుంటూ సహజ వనరులను కాపాడుకోవచ్చని తెలిపారు. నూతన సాంకేతికతను ఉపయోగించినట్లయితే అధిక దిగుబడి పొందవచ్చని సూచించారు. డాక్టర్ సుశీల చింతల చీఫ్ జనరల్ మేనేజర్ నాబార్డ్ మాట్లాడుతూ జిల్లా వర్షాధారం కావున రైతు సోదరులందరూ కూడా తక్కువ ఖర్చుతో కూడిన సమగ్ర వ్యవసాయ చేపట్టినట్లయితే సన్నా చిన్నకారు రైతులు సంవత్సరం పొడవునా ఆదాయం పొందవచ్చన్నారు. నాబార్డ్ సంస్థ వారు రైతులకు వ్యవసాయం, అనుబంధ రంగాలలో రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. డాక్టర్ బి.జమునారాణి విస్తరణ సంచాలకులు మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం పాలెం నందు ఏర్పర్చిన సమగ్ర వ్యవసాయ ప్రదర్శన సందర్శిస్తూ రైతు సోదరులు అందరు కూడా వారికి ఉన్న వనరులను ఆధారంగా సమగ్ర వ్యవసాయాన్ని చేపట్టినట్లయితే ఆర్థికంగా సుస్థిరంగా ఉండవచ్చని తెలిపారు. డాక్టర్ ఎం.మల్లారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు ఇతర అనుబంధ రంగాలను చేపట్టినట్లయితే మంచి నికర ఆదాయం పొందుతూ పంట వ్యర్థాలను సమర్థవంగా ఉపయోగించుకోవచ్చని తెలిపారు డాక్టర్ ఎం.గోవర్ధన్ ప్రధాన శాస్త్రవేత్త సమగ్ర వ్యవసాయం మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయంలో వివిధ రంగాల ప్రాముఖ్యత, యాజమాన్యం గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్‌పి ఆర్ఎస్ పాలెం కేవీకే పాలెం నాబార్డ్ అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారులు, రైతులు విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వేరోస్, విస్డం లీగ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వ్యాసరచన పోటీలు విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ రానున్న మహాత్మా గాంధీ 155వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించామని, ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ సంపత్ కుమార్, మబ్బు రాము, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ధూమపానం చేస్తే అనారోగ్య పాలు

- మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్

పెద్దకొత్తపల్లి : దూనపానం చేయడం వల్ల మనిషి రోగాల బారిన పడతారని అందుకు ధూమపానం చేయరాదని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ సూచించారు. మంగళవారం మండల ఆరోగ్య కేంద్రంలో ధూమపాన వ్యతిరేక అవగాహన సదస్సు పాఠశాల విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధూమపానం చేయడం వల్ల లంగ్స్ క్యాన్సర్, బ్రెయిన్ స్ట్రోక్, గుండె జబ్బులు వంటి అనేక రోగాలు వస్తాయన్నారు. అందుకోసం ధూమపానానికి దూరంగా ఉండాలని సూచించారు. అనారోగ్యం పాలు అవుతారని వీటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.అంతేకాకుండా పండ్లకు గారాలు ఏర్పడడం, బొక్కలు మెత్తబడడం వంటి సమస్యలు ఏర్పడతాయని వీటికి అలవాటు పడ్డ విద్యార్థులు చిన్నతనంలోనే పెద్దవారికి క్యాన్సర్ రోగం వచ్చే అవకాశం ఉందని పిల్లలు తమ తల్లిదండ్రులకు ధూమపానం చేయడం వచ్చే కష్టాలను తెలపాలని అదేవిధంగా ధూమపానానికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమం మంగళవారం నుండి అక్టోబర్ 13 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విజయ్ కుమార్, సిహెచ్ఓ శ్రీనివాసులు, సూపర్వైజర్ వినోద సిబ్బంది రవీందర్ రెడ్డి చిన్నయ్య భాగ్యమ్మ దేవకమ్మ ఏఎన్ఎంలు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ఐపై చర్య తీసుకోవాలి : కేపీఎస్, దళిత సంఘం

నవతెలంగాణ-తాడూర్



ఆర్ఐ సల్మాన్‌పై చర్య తీసుకోవాలని కేవీపీస్, దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కేవీపీస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఆర్ఐపై చర్య తీసుకోవాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో ఎస్సీ, బీసీ, ఎస్టీ ప్రజల కులం, ఆదాయం వివిధ రకాల సర్టిఫికెట్లను పంచనామ, సంతకాలు పెట్టే అధికారి ఆర్ఐ పంచనామ లేనిదే కార్యాలయంలో ఏ పని చేయడానికి రాదన్నారు. ఆర్ఐ ప్రజలను రోజు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ సర్టిఫికెట్ల పంచనామ నిర్వహించకుండా సంతకాలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న ఆర్ఐపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీమా భాయ్ అంబేద్కర్ సేవాసమితి నాయకులు బాలవేంకటయ్య దళిత సంఘాలు కోట్ర బాలు నాదేపల్లి పరశురాం పోసగళ్ల పరుశరాములు ఎర్రోళ్ల రాజు బంగరోల్ల భీమయ్య బేబ్బర్ల కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

సోలార్ పైలెట్ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి

- టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ

నవతెలంగాణ-కందనూలు

సోలార్ విద్యుత్ పైలెట్ ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేయాలని టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి కలెక్టర్ బాదావత్ సంతోష్, విద్యుత్ శాఖ అధికారులతో కొండారెడ్డిపల్లి సౌర విద్యుత్ పనులపై గూగుల్ మీట్ నిర్వహించినారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నుండి విద్యుత్ శాఖ అధికారులుతో కలెక్టర్ పాల్గొన్నారు. టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సోలార్ విద్యుత్‌ను వినియోగించుకునే ప్రయత్నంలో భాగంగా, పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా సోలార్ విద్యుత్‌కు మార్చే ప్రయత్నంలో కింద ఎంపిక చేసిన కొండారెడ్డిపల్లి గ్రామంలో అధికారులంతా సోలార్ విద్యుత్‌పై అందుకు కావాల్సిన కార్యాచరణ ప్రణాళికను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, తాను త్వరలో గ్రామాన్ని సందర్శిస్తానని సీఎండీ తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొండారెడ్డిపల్లిలో సోలార్ విద్యుత్‌పై కొనసాగుతున్న పనులను సీఎండీకి వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని కొండారెడ్డి



పల్లిలోని గృహ అవసరాలకు సంబంధించి 499 సర్వీస్ కనెక్షన్లు ఉన్నాయని, వాణిజ్య అవసరాలకు సంబంధించి 66 సర్వీస్ కనెక్షన్లు, పరిశ్రమలకు సంబంధించి 10 సర్వీస్ కనెక్షన్లు, వ్యవసాయ కనెక్షన్లు 867 ఉన్నాయని, విద్యుత్ దీపాలకు సంబంధించి ఏడు కనెక్షన్లు ఉన్నాయని, విద్యుకు సంబంధించి రెండు కనెక్షన్లు ఉన్నాయని వీటన్నిటికీ కావాల్సిన ఓల్టేజ్ దానికి తగ్గ ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కొండారెడ్డిపల్లిలో కొనసాగుతున్న గ్రామంలో సోలార్ విద్యుత్ పైలెట్ ప్రాజెక్టు ద్వారా రైతులు, గృహ సముదాయాలు, కుటుంబాల వారీగా పేర్లు నమోదు తదితర అంశాలను రానున్న మూడు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రథమంగా కొండారెడ్డిపల్లిలో సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు, కాలుష్య రహిత పర్యావరణహిత ఇంధన వినియోగం కొరకు సౌర విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి వినియోగంలోనికి తీసుకొచ్చే పనులను అధికారులు అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. గ్రామంలో సోలార్ ప్రాజెక్టుకు కావాల్సిన భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వంగూరు తహసీల్దార్‌ను ఆదేశించారు. కొండారెడ్డిపల్లి గ్రామం అభివృద్ధి నోడల్ అధికారి డాక్టర్ జీవీ.రమేష్, జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, డీపీఓ రామ్మోహన్ రావు, విద్యుత్ శాఖ డీఈ శ్రీధర్ శెట్టి, విద్యుత్ శాఖ అధికారు పాల్గొన్నారు.

చెంచుల అభ్యున్నతికి కృషి జరగాలి : కలెక్టర్

చెంచుల అభ్యున్నతికి కృషి జరగాలని, జిల్లాలో పీవీటీజీ (పర్టికులర్లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్)గా గుర్తింపబడిన చెంచులకు ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమం ద్వారా వసతులు కల్పించాలని అధికారులను కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పీఎం జన్‌మన్ జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకంపై పీఓఐటీడీఏ రోహిత్ గోపిడితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో అంశాల వారీగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు చెంచుపెంటల్లో జరిగిన పనులను జరగాల్సిన పనులపై అంశాల శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 8 మండలాల్లోని 88 ఆదివాసి చెంచు పెంటల ప్రాంతాల్లో జీవిస్తున్న 8,772 మంది చెంచులకు ప్రధానమంత్రి జన్‌మన్ పథకం ద్వారా 11 రకాల మౌలిక వసతులు అందేలా చూడలన్నారు. చెంచు ప్రజలందరికీ ఆధార్ కార్డులను రానున్న వారం రోజుల్లో అందించాలని ఆదేశించారు. చెంచుల నివాస ప్రాంతాల్లో ఇప్పటికే మంజూరైన 890 ఇళ్లు, రోడ్ల వసతి, నివాసాలకు, తాగునీటి సరఫరా, మొబైల్ మెడికల్ యూనిట్లు, అంగన్వాడీ సెంటర్లు, అన్ని పెంటల్లో విద్యుత్ కనెక్షన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. పథకా లు అందించడంలో ఇబ్బందులు లేకుండా గుర్తింపు కార్డులు అందించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు.

వారంలోగా అందరికీ జనన ధ్రువీకరణ సర్టిఫి కెట్లు, ఆధార్ కార్డులు-ఆయుష్మాన్ భారత్ కార్డులు, కిసాన్ క్రెడిట్ కార్డులు అందించాలన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ అధికారులు ఆయుష్మాన్ భారత్ కార్డులను సర్వే ఫారమ్‌ల ఆధారంగా చెంచు సభ్యుల జాబితాను తయారు చేసి అందరికీ జారీ అయ్యేలా చూడాలని వైద్య ఆరోగ్యశాఖను ఆదేశించారు.

చెంచులకు ఎవరికైతే బ్యాంకు ఖాతాలు లేవో వారందరికీ జన్‌ధన్ బ్యాంక్ అకౌంట్లును ప్రతి ఒక్కరికి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను ఆదేశించారు. పట్టా ఉన్న కుటుంబ భూ యజమాని మరణిస్తే వారి కుటుంబ వారసులకు భూ బదలాయింపులను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు.

కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవీ.రమేష్, పీడీ డీఆర్డీఏ చిన్న ఓబులేష్, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు, అచ్చంపేట కొల్లాపూర్ ఆర్డీవోలు మాధవి, నాగరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, 8 మండలాల ఎంపీడీవోలు, తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో మంత్రుల బృందం పర్యటన

కందనూలు : జిల్లాలో బుధవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులతో కూడిన మంత్రుల బృందం జిల్లాలోని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొల్లాపూర్ మండలం ఏల్లూరు రిజర్వాయర్, బిజినపల్లి మండలం వట్టెం వద్ద నిర్మిస్తున్న వెంకటాద్రి రిజర్వాయర్లను సందర్శించి అక్కడ కొనసాగుతున్న పనులను పరిశీలించి, అనంతరం నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజా ప్రతినిధులు, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

'స్వచ్ఛతను జీవనంలో భాగం చేసుకోండి'

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లాలోని ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడమే కాకుండా స్వచ్ఛతను జీవన విధానంగా మార్చుకోవాలని అదనపు కలెక్టర్ దేవ సహాయం అన్నారు.'స్వచ్ఛత హీ సేవ'లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాల నుంచి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలు కూడా ఆరోగ్య పరిరక్షణ కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం పట్టణంలోని బాలికల పాఠశాల నుంచి విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన, కమిషనర్ నరేష్ బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి, పురపాలక సంఘ కార్యాలయ, మెప్మా సిబ్బంది, జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిలకు మెమోలు జారీ

నవతెలంగాణ స్పందన

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం పరిధిలోని తూర్పు గ్రామపంచాయతీలలో ఈనెల 17న ప్రజా పాలన దినోత్సవం నాడు నవతెలంగాణ విలేఖరి 8 గ్రామ పంచయతీలను సందర్శించగా 11గంటల నుండి మధ్యాహ్నం లోపు అన్ని గ్రామ పంచాయతీలకు తాళాలతో దర్శనమిచ్చాయి. గ్రామాల్లో పారిశుద్ధ్యం కనుమరుగైపోయి దర్శనమిచ్చాయి. వీటి పట్ల ఎంపీడీవోను చరవాణిలో వివరణ కోరి నవతెలంగాణ పత్రికలో ఈనెల 19న ప్రచురించగా స్పందించిన అధికార యంత్రాంగం 8 గ్రామపంచాయతీలో కార్యదర్శులకు మెమోల జారీ చేసినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు విధినిర్వాహణలో గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్నామని చెప్పినట్లు విశ్వాసనీయ సమాచారం. మెమోలతో సరి పెడతార లేక చర్యలేమైనా తీసుకుంటారా అని వేచి చూడాలి.

మందుల కొరత తీర్చాలని పీహెచ్‌సీ ముందు నిరసన

నవతెలంగాణ-తిమ్మాజిపేట



మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పర్మి నెంట్ వైద్యాధికారిని ఏర్పాటు చేయాలని, మందుల కొరత తీర్చాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ నాయకులతో కలిసి ప్రభుత్వం ఆరోగ్య కేంద్రం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో వైద్యులు సమయానికి రావడం లేదని, ఇంజక్షన్లు తీసుకోవడానికి సిరంజిలు లేవని, మందుల కొరత ఉందన్నారు. ఆస్పత్రిలో వైద్యులు లేకపోవడంతో అత్యవసరంగా రోగులు వస్తే వారి పరిస్థితి ఏందని మండిపడ్డారు. అనంతరం ఆస్పత్రిలో ఉన్న ఫార్మసిస్టు బాలరాజుతో మాట్లాడారు. సిరంజీలు, మందులు ఎందుకు లేవని అడగగా జిల్లా కేంద్రం లోనే కొరత ఉందన్నారు. టీఎస్ఎంఎస్ఐడీఎండీతో మాట్లాడి సర్జికల్ ఐటమ్స్ తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లా ఉపవైద్యాధికారికి మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదన్నారు. వారి వెంట నాయకులు, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, స్వామి, కొత్త వెంకటేష్, హుసేని, రవి నాయక్, శివ తదితరులు ఉన్నారు.

రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

- తెలంగాణ రైతు సంఘం

జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్

నవతెలంగాణ-కొల్లాపూర్



అర్హులైన రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు లక్షల లోపు రైతు రుణాలు వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి నేటికీ సగం మందికి కూడా రుణాలు మాఫీ చేయలేదని విమర్శించారు. రైతు రుణాలు అన్ని అర్హతలు ఉన్నా కూడా వ్యవసాయ శాఖ సాంకేతికతలో రకరకాల కారణాలు చూపుతూ మొదటి విడత, రెండవ విడత, మూడవ విడతల అర్హత ఉన్న రైతులకు కూడా పలు సాంకేతిక కారణాలు లేకున్నా కూడా రుణాలు మాఫీ చేయలేదన్నారు. తక్షణమే అర్హత ఉన్న ప్రతి రైతు కూడా మొదటి రెండవ మూడవ విడతలలో మాఫీ కానీ రైతులందరికీ మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా రుణాలు మాఫీ కానీ రైతులందరిని సమీకరించి కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో రైతు సంఘం కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.బాలపీరు, నాయకులు వెంకట్, సలీం, సురేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా జిల్లా మహాసభను జయప్రదం చేయండి

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

కందికొండ గీత

నవతెలంగాణ-కందనూలు

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 29న జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ మహాసభలకు ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ హాజరవుతున్నట్టు ఆమె తెలిపారు. ఈ మహాసభలకు జిల్లాలోని మహిళలు పెద్ద ఎత్తున



పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు నిర్మల వెంకటమ్మ సునీత తదితరులు పాల్గొన్నారు.

న్యాస్ పరీక్షకు విద్యార్థులను సిద్ధం చేయాలి

- జిల్లా సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్

నవతెలంగాణ-తెలకపల్లి



డిసెంబర్ నెలలో నిర్వహించే న్యాస్ పరీక్షలో ఉత్తమ ఫలితాలను సాధిం చేందుకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని జిల్లా సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆంగ్ల పాఠశాల సముదాయ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో ఆంగ్ల పదజాల నైపుణ్యాన్ని పెంపొందించాలని, అన్ని పాఠశాలల్లో లిప్ ప్రోగ్రాం పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఈ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించి, ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో 40 కొబ్బరి మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, సెక్రటరీలు శివప్రసాద్, రామకృష్ణ, రిసోర్స్ పర్సన్లు రఘురాంరెడ్డి, రాజశేఖర్ రావు. ఐఈఆర్పి రాజవర్ధన్ రెడ్డి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శ్యాంసుందర్, ఆయా పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఊరుకొండ

ఊరుకొండ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని.. ప్రభుత్వంతో కొట్లాడి రూ.200 కోట్లు మంజూరు చేయించి వివిధ అభివృద్ధి పనులను చేపడతామని.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం ఇంతకైనా తెగిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఊరుకొండ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే తన సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తూ అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ 'షూ' పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి ఇప్పటికే ఇండోర్ స్టేడియం మంజూరు కాగా ఆర్ అండ్ బీ, పంచాయితీ రాజ్ తదితర విభాగాల నుంచి దాదాపు రూ.100 కోట్లు మంజూరు కానున్నాయని.. మండలంలోని అన్ని గ్రామాలు తండాలకు రోడ్లు.. వివిధ పనులు చేపట్టడానికి సుమారు 200 కోట్లు కావాలని అందుకు ప్రభుత్వాన్ని అడిగి తీసుకొస్తాననిహామి ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచులు వనజ బాలస్వామి, తలసాని అనిల్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, సత్యం రెడ్డి, దండోత్కర్ అనిత నాగోజి, వీరెడ్డి పర్వత్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, గంగాపురం విజయమ్మ పాండురంగారెడ్డి, రజిత కృష్ణయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, వీరస్వామి, దుబ్బ మల్లేష్, దుబ్బ యాదయ్య, మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, ముఖ్య నాయకులు సుదర్శన్ రెడ్డి, అబ్దుల్ సమీ, గోపాల్, వహిదోద్దీన్, మనోహర్ రెడ్డి, నర్సిరెడ్డి, తిరుమని రవీందర్ గౌడ్, శంకర్, కృష్ణారెడ్డి, చంద్రయ్య, అయుబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : ఎస్ఈ

నవతెలంగాణ-అచ్చంపేట

అన్ని గ్రామాలలో తాగినీటి సమస్య లేకుండా మిషన్ భగీరథ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఈ శ్రీధర్ రావు, సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీకి మంచినీటి సరఫరా సహాయకులను నియమించారు. మంచినీటి సరఫరాలో సమస్యలు వచ్చినప్పుడు వాటి పరిష్కారానికి ఏ విధంగా చేయాలనే అంశాలపై సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. అచ్చంపేట డివిజన్ పరిధిలోని అన్ని మండల



కేంద్రాలలోని రైతు వేదికలలో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడారు నీటి సరఫరాలో సింగిల్ ఫేస్ మోటర్లు రిపేర్ వచ్చినప్పుడు ఏ విధంగా వాటిని పరిష్కరించాలి. వాటర్ ట్యాంకుల పరిశుభ్రత, హెచ్‌పి పైపులు లీకేజీ అరికట్టుట జంక్షన్‌ల వద్ద పైపుల మరమ్మత్తులు, మిషన్ భగీరథ నీటి సరఫరాలో పొందుపరిచిన అంశాలు, నీరు కలుషితం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్రామాలలో చేతిపంపులు మరమ్మత్తుల ప్రక్రియ తిరిగి వినియోగించే విధానంపై అధికారులు వారికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఇల్లు సుధాకర్ సింగ్, సుదర్శన్, హేమలత, బాబు, బలరాం, సందీప్, బాల్‌రాజ్, సాయి, తదితరులున్నారు.

కల్వకుర్తిలో ఈనెల 28న బీసీల మహాధర్నా

కల్వకుర్తి టౌన్ : స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ కల్వకుర్తి పట్టణంలో ఈనెల 28న బీసీ మహాసభ ఆధ్వర్యంలో బీసీల మహాధర్నా నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ మహా ధర్నాకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యతో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గ నలుమూలల నుంచి బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

'నార్లాపూర్ మీదుగా లింగాలకు ఆర్టీసీ బస్సు నడపాలి'

నవతెలంగాణ-కొల్లాపూర్

రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలతో కొల్లాపూర్ నుండి నార్లాపూర్ మీదగా లింగాల వరకు ఆర్టీసీ బస్సు నడపాలని కోరుతూ మంగళవారం కొల్లాపూర్ డిపో మేనేజర్ ఉమా శంకర్ గౌడ్‌కు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లా పూర్ నుండి వయా నార్లాపూర్ మీదుగా మారేడుమాన్ దిన్నె, చంద్రబండతండా, కొత్త యాపట్ల, పాత యాపట్ల, అంబట్ పల్లి, లింగాల వరకు ఆర్టీసీ బస్సు నడపాలని మంత్రిని సోమవారం ఆయా గ్రామాల నాయకులు కోరారు. మంత్రి వెంటనే కొల్లాపూర్ డిపో మేనేజర్‌కి ఫోన్ చేసి పై గ్రామాల మీదుగా లింగాల వరకు బస్సు నడుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

28న జిల్లాస్థాయి యువజన సాంస్కృతిక పోటీలు

కందనూలు : యువజన సర్వీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజనోత్సవాలు ఈ నెల 28న ప్రారంభమవుతాయని ఆ శాఖ అధికారి వి.సీతారాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి సాంస్కృతిక ఉత్సవాల క్రింద, అనేక అంశాలలో యువజనులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు సంబంధించిన కళాకారులైన యువతీ, యువకులకు ఈ క్రింది అంశాలలో పోటీలలో పాల్గొనాలన్నారు. ఇందులో ముఖ్యంగా జానపద నృత్యం -సమూహం, జానపద నృత్యం -వ్యక్తిగత, జానపద పాట -సమూహం, జానపద పాట -వ్యక్తిగత, లైఫ్ స్కిల్స్, కాంపోనెంట్ -కథా రచన, కవిత్వం, పేయింటింగ్, వ్రకృత పోటీలలో, (నేపథ్య పోటీ) సైన్స్ అండ్ టెక్నాలజీలో ఆవిష్కరణ, **Yuvakriti** నందు హస్తకళ, టెక్స్ టైల్, వ్యవసాయ ఉత్పత్తులలో ప్రతి అంశంలో విజేతలను నిర్ణయించి మొదటి స్థానం పొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ పోటీలో పాల్గొనే యువ కళాకారులు నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. అలాగే ఈ జిల్లాస్థాయి పోటీలు సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్, నాగర్‌కర్నూల్‌లో జరుగుతాయన్నారు. పోటీలలో పాల్గొనే వారికి వయస్సు పోటీ నిర్వహించు నాటికి 15 నుంచి 29ఏళ్లలోపు ఉండాలన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెం.9493112095, 9059174909 లేదా నేరుగా జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
బుధవారం | సెప్టెంబర్ 25, 2024 | www.navatelangana.com

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్



నవతెలంగాణ - నారాయణపేట

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ, కార్మిక సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ డిమాండ్ చేశారు. మంగళవారం కాంట్రాక్టు ఉద్యోగ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన సర్వే నిర్వహించారు.జిల్లావ్యాప్తంగా పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని ఇచ్చే అరకొర వేతనం కూడా ప్రతినెల రెగ్యులర్గా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని విధానం అమలు కావట్లేదని తెలిపారు.కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో సర్వే చేసి వచ్చిన సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవడం జరుగుతుందని అందులో భాగంగా నారాయణపేట జిల్లాలో కూడా ఈ సర్వే చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు , యూనియన్ రాష్ట్ర నాయకులు కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా ఓటర్ నమోదు నిర్వహించాలి

- ఎన్నికల ముఖ్య అధికారి సుదర్శన్ రెడ్డి
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్రంలో ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ సిక్త పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, ఆర్డీఓ మధుమోహన్ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటీ సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతం పైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి 100 శాతం ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటీ సర్వే పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ ఉన్న ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సీ.ఈ.ఓ ఆదేశించారు. సెప్టెంబర్ నెలా ఖరు వరకు పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు నోటీసు జారీ చేసి నిర్దేశిత ప్రొసీడ్ ర్ అయిన తరువాత తొలగించాలని అన్నారు. ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతి నిధులకు తెలియజేయాలని అన్నారు. నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బీ.ఎల్.ఓ యాప్‌లను అప్ లోడ్ చేయాలని అన్నారు.బీ.ఎల్.ఓ యాప్ వినియోగం పై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 ముందు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, ఆర్.డీ.ఓ. మధు మోహన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల్లో రొటేషన్ పద్ధతిని పాటించాలి : కలెక్టర్





నవతెలంగాణ - నారాయణపేట

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో వెనక బెంచీ లో ఉన్న విద్యార్థులను ముందు బెంచిలోకి, ముందు బెంచీ లో ఉన్న విద్యార్థులను వెనక బెంచీ లో కూర్చోబెట్టే (రొటేషన్) విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం జిల్లాలోని దామరగిద్ద మండలం కాన్ కుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పదో తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ అక్కడ కొనసాగుతున్న డిజిటల్ ఆంగ్ల బోధనను పర్యవేక్షించారు. ఆ గదిలో ఉపాధ్యాయురాలు బోధిస్తున్న మాయాబజార్ పాఠ్యాంశంపై విద్యార్థులకు కలిగిన అవగాహనపై ఆరా తీశారు. ఎన్ని లెసన్స్ ఉన్నాయని? ఇప్పుడు ఎన్నో లెసన్ నడుస్తోందని, ఇంతవరకు ఎన్ని పరీక్షలు జరిగాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గదిలో వెనక బెంచీ లో ఉన్న రాధిక అనే విద్యార్థిని కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోవడంతో నేరుగా వెనక బెంచీ లోకి వెళ్లిన కలెక్టర్ అక్కడున్న విద్యార్థులు అందరితో ఆంగ్ల పాఠ్యాంశాన్ని చదివించారు. వెనక బెంచి లో ఉన్న విద్యార్థులను ముందు బెంచిలో కూర్చో బెట్టాలని, ముందున్నవారిని వెనక బెంచీలో కూర్చో బెట్టాలని, ఇలా ప్రతి తరగతి గదిలో రోజూ విద్యార్థుల సీట్లను మార్చాలని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం 84 శాతం ఉందని ఈసారి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, 9 ప్లస్ జీపీఏ ఖచ్చితంగా రావాలని, కనీసం నలుగురు విద్యార్థులైన 10 జీపీఏ సాధించాలని చెప్పారు. డిసెంబర్ వరకు సిలబస్ పూర్తి అవుతుందని, అప్పటినుంచి రివిజన్ చేయాలన్నారు. విద్యార్థులు డైరీ మెయింటెన్ చేయాలని, ఏ రోజు ఏం చదివాం అనేది డైరీలో పొందుపరచాలని సూచించారు. అనంతరం హెచ్ఎం గదిలోకి వెళ్లి ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్‌లను కలెక్టర్ పరిశీ లించారు. తరగతుల వారీగా విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి, గైర్హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు మాట్లాడి వారిని పాఠశాలకు రప్పించే విధంగా శ్రద్ధ తీసుకో వాల న్నారు. పాఠశాల విజిట్ రిజిస్టర్ ఖాళీగా ఉండడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. డీఈఓ కు ఫోన్ చేసి విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు దాటినా ఒక్క సారి కూడా కాన్ కుర్తి పాఠశాలను ఎందుకు పరిశీ లించలేదని ప్రశ్నించారు. దీనిపై వివ రణ ఇవ్వా లని ఆదేశించారు. పాఠశాలల్లో స్కావెంజర్ల నియా మకాన్ని చేపట్టాలని డీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల ఆవరణలోని ఉర్దూ మీడియం పాఠశాల తరగతి గదులను కలెక్టర్ పరిశీ లించారు. విద్యార్థుల సంఖ్య తక్కువ ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న అంగన్వాడీ కేంద్రానికి వెళ్లగా కేంద్రంలో అంగన్వాడీ టీచర్ లేకపోవడంతో ఆయాతో మాట్లాడారు. కేంద్రంలో ఎనిదేళ్ల బాలుడు కార్తీక్ ఎందుకు ఉన్నాడని అయాను ప్రశ్నించారు. చెల్లెలి కోసం కార్తీక్ వచ్చాడని, అదే గ్రామంలో మరో పాఠశాలలో కార్తీక్ చదువు కుంటు న్నాడని ఆయా తెలపడంతో కార్తీక్ ను పాఠశాలకు పంపించాలని సూచించారు. కేంద్రంలో చిన్నారులకు చేసిన పౌష్టికాహారంను పరిశీలించారు. పాఠశా లలో మరుగు దొడ్లకు తలుపులు సరిగా లేవని, నీటి వసతి లేదని గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితమే సమస్య తీరిందని ఆ పాఠశాల హెచ్ఎం కలెక్టర్‌కు తెలిపారు. అయితే పాఠశాల ఆవరణలో చెడిపోయిన బోరును మర మ్మతులు చేయిస్తే పూర్తి స్థాయిలో సమస్య తీరుతుందని గ్రామస్తులు కలెక్టర్ ను కోరారు. పాఠశాల ఆవరణను, చిన్న చిన్న సమస్యలను గ్రామ పంచాయతీ నిధులతో పరిష్కరింప చేయాలని కలెక్టర్ ఎంపీడీవోను ఆదేశించారు. పాఠశాలకు చెం దిన వంటగదిని, పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ అపరిశుభ్రతపై అసహనం వ్యక్తం చేశారు. తాగునీటి కుళాయిలకు సంబంధించి ప్లాట్ ఫామ్ లేకపో వడంపై ఏ.ఈ. ధర్మరాజు ను ప్రశ్నించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్లాట్ ఫామ్ నిర్మించి, రెడీమేడ్ వాటర్ ట్యాప్‌లను ఎందుకు అమర్చలేదని ఏ.ఈని నిలదీశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి సంబంధించి 25 శాతం నిధులు మా త్రమే విడుదల య్యాయని ఏ.ఈ బదులు ఇవ్వడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని పాఠశాలలకు 50 శాతం నిధులను ముందే విడుదల చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. 25 శాతమే నిధులు విడుదలయ్యాయని ఏ.ఈ చెప్పడంతో కలెక్టర్ పీఆర్ ఈఈ హీర్యా నాయక్ కు ఫోన్ చేసి ఏ.ఈ ధర్మరాజు నిర్లక్ష్య వైఖరిపై శాఖ పరమైన చర్య తీసుకోవాలని ఈఈని ఆదేశించారు. లేనిపక్షంలో నేనే చర్య తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు.



ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

నవతెలంగాణ - మల్లకల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవం సెప్టెంబర్24 ను ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ జీ. కృష్ణ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులలో విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసాన్ని, లోకజ్ఞానాన్ని పెంపొందిస్తుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఎన్ఎస్-ఎస్ ద్వారా పొందిన జ్ఞానాన్ని, సేవను ప్రజలలోకి తీసుకెళ్లి వారి ఇంటి దగ్గర కూడా ఇవి పాటించే విధంగా ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్ రంగస్వామి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కొఠారి కమిషన్ సూచనల మేరకు.. మానవసేవే మాధవసేవ అనే సంకల్పంతో ఎన్ఎస్ఎస్ రూపొందిందని తెలియజేస్తూ ఇది విద్యార్థులలో ఉన్న యువ రక్తాన్ని సేవ చేయడానికి సేవా గుణాన్ని ప్రజలకు అందించడానికి తోడ్పడుతుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా లక్షలాది మంది యువత ఉన్నారని, ఇది దేశాభివృద్ధికి ముఖ్య భూమిక అని తెలిపారు. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలలోకి వెళ్లి పరిశుభ్రత, ఇటీవల జరుగుతున్న సైబర్ క్రైమ్, లైంగిక నేరాలపై అవగాహన కలిగించాలన్నారు. దేశం కోసం సేవ చేసిన దేశ సేవకుల చరిత్రను ప్రేరణగా తీసుకొని సేవ చేయడానికి ముందుండాలని, తల్లిదండ్రులను , గురువులను గౌరవిస్తూ దేశ సేవ చేయడం ద్వారా వ్యక్తిత్వాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామాంజనేయులు గౌడు ఎన్ఎస్ఎస్ ఉద్దేశాలు, విలువలు, చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు సామాజిక సేవలో యువత పాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ పాటలు, జానపద గేయాలతో కార్యక్రమాన్ని ఉత్రూతలూగించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ -2 ప్రోగ్రాం ఆఫీసర్ నరసింహులు, అధ్యాపకులు గోవర్ధన్ శెట్టి , దేవసేనారెడ్డి , తిమోతి, శ్రీనాథ్ , జయరాం , ఈఫ్టికార్ , అహ్మద్ , కమలహాసన్, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.హృదయ రాజు ఆదేశాల మేరకు.. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే ఎస్ డీ రాజు ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సేవ పథక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రోగ్రాం అఫీసర్ మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అని దానితో పాటు సేవ అందించడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర అద్వితీయం అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సెప్టెంబర్ 24 న జాతీయ సేవా పథకం దినోత్సవం వేడుకలు నిర్వహించారు. వాలంటీర్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టు ఆవరణను పరిశుభ్రంగా చేశారు. అనంతరం వాలంటీర్లకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె ఎస్ డీ రాజు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

నవతెలంగాణ - ధరూర్



ఎన్ఎస్ఎస్‌డే సందర్భంగా మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాలలో కళాశాల మైదా నాన్ని శుభ్రం చేశారు. ధరూ రులో అవగాహన ర్యాలీ నిర్వహి ంచారు. ఈ సంద ర్భంగా డీ శ్రీనివాస్ మాట్లాడారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హృదయరాజు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

తపస్ మండల కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రంలోని సీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తపస్ ఉపాధ్యాయ మండల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా పని చేయడంలో ఉపాధ్యాయుడు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు.

నూతన మండల కమిటీ..

మండలం కమిటీ అధ్యక్షులుగా కుంటిమారి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సి. గోపాల్ , సహ అధ్యక్షులుగా రవీందర్ నాయక్ , ఉపాధ్యక్షులుగా సుజాత , సహాయ కార్యవర్గ సభ్యులుగా ప్రతిభ, వసుంధరలను ఎన్నుకున్నారు. రాష్ట్ర అకాడమిక్ కన్వీనర్ గుంపు బాలరాజు ఆధ్వర్యంలో ఊట్కూర్ కాంప్లెక్స్ సెక్రటరీగా నర్సింలు చిన్న పొర్ల కాంప్లెక్స్ సెక్రటరీగా తిరుపతి నాయక్ పెద్ద జట్రం కాంప్లెక్స్ సెక్రటరీగా నరసింహారాజులను ఎన్నుకున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం..

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కిషోర్ కుమార్ జగదీష్ కుమార్ వెంకటేష్ గోపాల్‌ను తపస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకై పోరాడుదాం

- సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణ, ఐ ఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్



నవతెలంగాణ - మక్తల్

జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకై పోరాడుదాం అని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణ, ఐ ఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్‌లు పిలుపు నిచ్చారు. జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ స్థాపన 151వ వార్షికోత్సవం సందర్భంగా మక్తల్ పట్టణంలోనీ కిరాణం అండ్ మర్చంట్ అసోసియేషన్ భవన్లో సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో "కుల నిర్మూలన సదస్సు" నిర్వహించారు.ఈ సదస్సుకు సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి భగవంతు అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణ, ఐ ఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్‌లు మాట్లాడుతూ ఆదిమ సమాజంలో మనుషులందరూ సమానంగా జీవించారని అన్నారు. భారతదేశంపై ఆర్యుల దండయాత్ర తర్వాత పరిణామ క్రమంలో కులం ఏర్పడ దని అన్నారు. మనుషుల మధ్య వివక్షత మంచి విషయం కాదని, వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. చాతుర్వర్ణ వ్యవస్థ అమానవీయ విలువలను నేర్పుతోందన్నారు. వృత్తుల ఆధారంగా కులాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. కుల నిర్మూలన పోరాటంలో కార్మికులు, కర్షకులు, యువకులు, విద్యార్థులు మహిళలు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. కుల వివక్షను పాటిస్తున్న సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు. వీటికి వ్యతిరేకంగా 1873 సెప్టెంబర్ 24 ఎన జ్యోతిరావు పూలే సత్యశోధకు సమాజ్ సంస్థను స్థాపించి పోరాట రూపాన్ని ఎన్నుకున్నారన్నారు. ప్రజల మధ్య ఐక్యతను సమానత్వ భావనను పెంపొందించడంలో జ్యోతిరావు పూలే ఆదర్శనీయడని అన్నారు. స్త్రీలకు చదువు కావాలని పూలే భార్య అయిన సావిత్రికి చదువు నేర్పి మహిళలకు విద్య అందించే విధంగా ముందుకు నడిపారన్నారు. పూలే స్థాపించిన సత్యశోధకు సమాజ్ ఏర్పడి 150 సంవత్సరాలు గడిచిన సమాజంలో కులం నేటికీ కొనసాగుతుందన్నారు. సమాజ మార్పు కోసం కుల నిర్మూలన కోసం, పోరాడిన ఎందరో మహానుభావులను ఆదర్శంగా తీసుకొని కార్మిక వర్గం, రైతాంగం ముందుకు పోవాలని అన్నారు. అంటరానితనం, రెండు గ్లాసుల పద్ధతి, లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.జీ భుట్టో, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, పీవైఎల్ జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్, మల్లేష్ ,ఏఐకేఎస్ నాయకులు వెంకటేష్ ,మహిముద్, రాజు, ఆంజనేయులు, గోపాల్ పంచదేవ్ పాడు రాజు , వెంకటేష్, మల్లేష్, మారెప్ప, లోకేష్ , పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి అజయ్, ఉపాధ్యక్షులు సంధ్య, పీఓడబ్ల్యూ నాయకులు మహాదేవి, నరసమ్మ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండల్ లెవెల్ కబడ్డీ ట్రూ ట్రోపీకి లిటిల్‌స్టార్ విద్యార్థి ఎంపిక



నవ తెలంగాణ - నారాయణపేట

68వ ఎస్జీఎఫ్ నారాయణపేట మండల్ లెవల్ కబడ్డీ సెలెక్షన్ టూ ట్రోపీ కి లిటిల్ స్టార్ హై స్కూల్ విద్యార్థి టీ. మనోహర్ 9వ తరగతి విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ , ప్రిన్సిపాల్ ఉమా మనోహర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయికి ఎంపికా కావడం పట్ల పాఠశాల యాజమాన్యం విద్యార్థులు టీ. మనోహర్‌ను అభినం దించారు. పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పండెడ్ మాట్లాడుతూ పాఠశాలకు, మన జిల్లాకు, రాష్ట్ర స్థాయిలో పేరు తీసుకొని రావాలని టీ.మనోహర్‌ను ప్రోత్సహించారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్
- విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారంనారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రం లోని కస్తూర్బా విద్యాలయాన్ని మధ్యాహ్నం కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీకి వెళ్లిన సమయంలో అక్కడ విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి సిద్ధం కావడంతో మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించేందుకు ఆ విద్యార్థు లతో పాటు కింద కూర్చొని వారితో ముచ్చటిస్తూ భోజనం చేశారు. భోజనం బాగుందని, రోజూ ఇలాగే మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఎస్ఓకు సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ఆ విద్యాలయంలో పలు తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వసతి, సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. చదువు ఎలా సాగుతోందని విద్యార్థులను అడిగారు. విద్యాల యంలో జరుగుతున్న పదో తరగతి, ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థుల మినీ గ్రాండ్ టెస్ట్‌ను కలెక్టర్ పర్యవేక్షించారు. పై అంతస్తులోని డార్మెంటరీ గదిని పరిశీలించారు. విద్యాలయంలో డ్రైనేజీ సమస్య ఉందని, బోరు మర మ్మతు చేయించాలని, వంటగది పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో షెడ్డును నిర్మిస్తే విద్యార్థినులు అల్పాహారం, భోజనం చేసేందుకు అనువుగా ఉంటుందని ఆ విద్యాలయ ఎస్ఓ కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ డైనింగ్ హాల్ లేదా అని ప్రశ్నించగా, విద్యాలయంలో పాఠశాల తో పాటు, కళాశాల కూడా కొనసా గుతుండడంతో గదుల కొరత ఉందని, డైనింగ్ హాల్ ను కూడా తరగతి గదులకు వినియోగిస్తున్నట్లు ఎస్ఓ కలెక్టర్‌కు తెలిపారు. విద్యాలయంలో అత్యంత ప్రాధాన్యత ఉన్న పనులను అందుబాటులో ఉన్న నిధులతో చేయిం చాలని, అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి తనకు పంపించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయరామ్, ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీఓ ఉదయ్ శంకర్, కస్తూర్బా విద్యాలయ ఎస్ఓ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయడమే లక్ష్యం

- కాంగ్రెస్ నాయకులు వెంకటేష్‌గౌడ్



నవ తెలంగాణ - ఊట్కూర్

అర్హులందరికీ ఆరు గారెంటీల పథకాలు అమలుచేసి కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదవాడికి అండగా నిలుస్తుందని కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్ అన్నారు. మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు.. మండల పరిధిలోని ఒబ్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరుగారెంటీలోనీ మహాలక్ష్మి పథకంలో రూ.500 లకు గ్యాస్ సిలిండర్ పథకం సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గారంటీల్లో రైతు రుణమాఫీ మహి ళలకు ఉచిత బస్సు గ్యాస్ సిలిండర్లు తదితర గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. ప్రతి పేదింటికి ఆరు గ్యారెంటీలు అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. అర్హులు ఈ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి లక్ష్మీ గ్రామనాయకులు గోవర్ధన్ రెడ్డి ,శివశంకర్ , వెంకటప్ప , రాఘవేందర్ గౌడ్ , తిమ్మయ్య, బీరప్ప, లింగయ్యగౌడ్, మల్లేష్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ వీఆర్ఏలకు న్యాయం చేయండి

- పూర్వ గ్రామ రెవెన్యూ సహాయకుల హక్కుల పోరాట సమితి



నవతెలంగాణ - క్రిష్టా

గత ప్రభుత్వం వీఆర్ఏల సర్దుబాటు కోసం ఇచ్చిన జీవో 81 వలన 55 నుండి 61మధ్య వయసు గల పూర్వ వీఆర్ఏలకు అన్యాయం జరిగిందని స్పందించి న్యాయం చేయాలని పూర్వ గ్రామ రెవెన్యూ సహాయకుల హక్కుల పోరాట సమితి మనవి చేసింది. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 55 నుంచి 61 వయస్సు మధ్య గల పూర్వ గ్రామ రెవెన్యూ సహాయకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ నాగేంద్ర ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏల సర్దుబాటు కోసం ఇచ్చిన జీవో 81 85 98 వలన ప్రమోషన్ పొంది 55 నుంచి 61 వయస్సు మధ్య గల వృద్ధ వీఆర్ఏల కుటుంబాలు తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 2500 దళిత కుటుంబాలు రోడ్డున పడ్డాయని, తక్కువ సర్వీస్ చేసి ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండానే పదవీ విరమణ పొందుతూ ఉన్న ఒక్క ఆర్థిక వనరు కోల్పోయి కుటుంబ పోషణ భారంగా మారిందని, తినడానికి తిండి లేక రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గత 100 సంవత్సరాల నుంచి తమ పెద్దలు గ్రామాల్లో చేస్తూ వస్తున్న వెట్టి చాకిరీని గుర్తించి గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అన్యాయాన్ని ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దృష్టి సారించి మానవీయ కోణంలో ఆలోచించి వెంటనే తమ సమస్యల పట్ల స్పందించి న్యాయం చేకూర్చాలని కోరారు. ఈ సందర్భంగా అయినాపూర్ సాయిబన్న లక్ష్మణ, ఆనంపల్లి సాయిబన్న తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన ..
మరికల్ ప్రతిభా హైస్కూల్ విద్యార్థులు

నవ తెలంగాణ - మరికల్

పాఠశాలల్లో అప్పుడప్పుడు విహారయాత్రలకు, సైన్స్ ఫెయిర్లకు ఏదైనా ప్రత్యక్షంగా చూడడం అలాంటివి విద్యార్థులను తీసుకొని వెళ్తూ ఉంటారు. మరికల్ మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్ కరస్పాండెంట్ హనుమంత్‌రెడ్డి మంగళవారం తమ పాఠశాల విద్యార్థులను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఎస్వీఎస్ కళాశాలలో ఏర్పాటుచేసిన మెడికల్ ఎగ్జిబిషన్‌కు తమ పాఠశాల విద్యార్థులను తీసుకెళ్లారు. అక్కడ విద్యార్థులు మనిషి అవ యవాలు, మనిషి అస్తిపంజరం, మనిషి మృతదేహం, మనిషికి అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల వల్ల జరిగే ఆపరేషన్ విధానం, వాటికి ఉపయో గించే పరిక రాలు, విద్యార్థులకు చక్కగా అవగాహన కల్పించారు.మనిషి తల్లి గర్భంలో తొమ్మిది నెలలు ఏ విధంగా అభివృద్ధి చెందుతాడనే విషయాన్ని క్షుణ్ణంగా వివ రించారు. అనేక విషయాలను క్షుణ్ణంగా తెలుసుకుని వాళ్ళల్లో ఉండే భ యాన్ని కొంతవరకు తగ్గించుకునే విధంగా ఈ కార్యక్రమం బోధప డిందని విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వాళ్లకు ఈ అవగాహన చాలా వరకు ఉపయోగపడుతుందని విద్యార్థులు భావించారు. ఇలా పాఠ శాలలో యజమాన్యం విద్యార్థులకు ఇలాంటివి చూపించడం చాలా మంచిదని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
బుధవారం | సెప్టెంబర్ 25, 2024 | www.navatelangana.com

బాధ్యతతో విధులు నిర్వహించాలి : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రొహిబేషనరీ శిక్షణలో పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్ విధులు, తదితర విధులపై అవగాహన పెంచుకొని బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు ప్రొహిబెషనరీ ఎస్సైలకు సూచించారు. శిక్షణను పూర్తి చేసుకొని జిల్లా లో 9 నెలల పాటు ప్రొబేషనరీ ఎస్సై గా శిక్షణ పొందేందుకు జిల్లాకువచ్చిన 8 మంది సివిల్ ఎస్సైలు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని కలసి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం నలుగురు అధికారులకు గ్రేహౌండ్స్ శిక్ష ణకు , మరో నలుగురు అధికారులను పోలీస్ స్టేషన్‌లకు కేటాయించడం జరుగు తుందన్నారు. పోలీస్ స్టేషన్‌లో శిక్షణ పూర్తయిన వారికి గ్రేహౌండ్స్ శిక్షణకు, గ్రేహౌండ్స్ శిక్షణ పూర్తయిన వారికి పోలీస్ స్టేషన్ లకు కేటాయి ంచనున్నట్లు పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌లలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ గా,స్టేషన్ రైటర్స్‌గా,ఎస్‌హెచ్‌ఓ, వివిధ విభాగాలలో కూడా విధులు నిర్వహి ంచాల్సి ఉంటుందని, పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్‌పై పూర్తి అవగాహన పెంచు కోవాలని అన్నారు. బాధ్యతతో విధులు నిర్వహించాలని అన్నారు. డయల్ -100 కాల్స్ కు ఇన్ టైం లో రెస్పాండ్ కావడం, సర్వ్ చేయడం, కోర్టు డ్యూటీ, రిసెప్షన్ ఫంక్షనింగ్‌పై మరింత అవగాహన అవసరమని అన్నారు. సమాజంలో ఎప్పటి కప్పుడు కొత్త పోకడలతో జరుగుతున్న నేరాల పట్ల అవగాహన పెంచుకొని ఛేదించాలని సూచించారు.

ప్రొహిబెషనరీ ఎస్సైలు..

ఎం. తేజస్విని , బీజ తారక ,ఎస్. సతీశ్ కుమార్‌రెడ్డి , ఏ. కిరణ్ కుమార్, ఎస్.తరుణ్ కుమార్‌రెడ్డి ,ఏ.వెంకటేష్ గౌడ్ , టీ. స్వాతీ, ఎన్. కుమార్.

రాష్ట్రస్థాయికి గద్వాల కేజీబీవీ విద్యార్థులు

- జిల్లా విద్యా సమన్వయ అధికారి ఎస్తేర్‌రాణి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల కేజీబీవీ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు జిల్లా విద్యా సమన్వయ అధికారి ఎస్తేర్ రాణి తెలిపారు. ఎస్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో జనాభా విద్య విభాగం వారి జానపద నృత్య పోటీల స్థానిక బాల భవన్‌లో నిర్వహించారు. వీటిలో వివిధ పాఠశాలలకు చెందిన బృందాలు పాల్గొనగా పర్యావరణ పరిరక్షణపై నృత్య ప్రదర్శన చేసిన కేజీ బీవీ గద్వాల విద్యార్థులు ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. కేజీబీవీ ఉండవల్లి ద్వితీయ బహుమతి , జెడ్పీహెచ్‌ఎస్ అమరవాయి విద్యార్థులు తృతీయ బహుమతిని సాధించి నగదు ప్రోత్సాహకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రథమ స్థానంలో నిలిచిన కేజీబీవీ గద్వాల విద్యార్థులు అక్టోబర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటున్నట్లు తెలిపారు.విద్యతో పాటు కళ లను ప్రోత్సహి ంచాలని, వీటి ద్వారా సమా జానికి అవసర మయ్యే విష యాలను సులువుగా అందించవచ్చని అన్నారు. విద్యా ర్థులకు నగదు బహు మతులు అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్ర మంలో జడ్జీలుగా బాలభవన్ ఇన్స్ట్రక్టర్లు శంకర్ , సత్యం వ్యవహరించగా గైడ్ టీచర్లు విష్ణు, ప్రణీత ,సుజాత పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి..
నడిగడ్డ వాసి పేరు పెట్టడం హర్షణీయం

నవతెలంగాణ - మల్దకల్

తెలుగు విశ్వవిద్యాలయానికి నడిగడ్డ వాసి బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం పట్ల మండలంలోని దాసరపల్లి గ్రామానికి చెందిన రచయిత, కవి అవనిశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం చేశారు. భాష ప్రాతిపదికగా 1985 డిసెంబర్‌లో పొట్టి శ్రీరాముల విశ్వవిద్యాలయను ఏర్పాటు చేశారని, ఈ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశా లలో తెలుగు భాష అభివృద్ధే ధ్యేయంగా ప్రారంభించబడిందిదని పేర్కొన్నారు. ఇప్పుడు తెలుగుభాషతో పాటు, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళలు, విజ్ఞానం, జానపద రంగం వంటి బహుముఖమైన రంగాలలో సమగ్ర వికాసం కోసం, నిరంతరం బోధన, పరిశోధన, ప్రదర్శన, వంటి వాటిపై నిరంతరం కృషి చేస్తుందన్నారు. తెలుగు యూనివర్సిటీ. ఈ విశ్వవిద్యాలయనికి తెలంగాణ ప్రభుత్వం నడిగడ్డ వాసి బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం పట్ల జోగులాంబ గద్వాల్ జిల్లా సాహితీ వేత్తలు, కవులు, రచయితలు ఊర్ల ఈశ్వర్ రెడ్డి, వెంకట్రామయ్య శేట్టి,రామ్మోహన్ రావు, రాధాకృష్ణమూర్తి, హరి నాగభూషణం, నాగేశ్వరచారి, బైరో జురాజశేఖర్, మాసుంబీ,సుంకరి బసవరాజప్ప నాగరాజు, అవనిశ్రీ, పవన్ కూమార్ , బుచన్న, భూచంద్ర, మహేంద్రర్, అంబంటి భాను ప్రకాష్,గొందిమల్ల మహ బూబ్‌సాబ్ , రాజేష్, మంగళగిరి శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

బీసీ కులగణన తర్వాతే..
స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలి

- బీఎస్పీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ బండారి ఎస్.రాజ్



నవతెలంగాణ - మల్దకల్

బీసీ కులగణన తర్వాతే.. స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని బీఎస్పీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ బండారి ఎస్.రాజ్ అన్నారు. మంగళవారం మల్దకల్ మండలం కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బీసీ కులగణనపై రాష్ట్ర మంత్రులు రోజు పేపర్ ప్రకటనలకే తప్పా ఆచరణలో ముందుకు పోవడంలేదన్నారు. స్థానిక ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు 42శాతం పెంచుతామని కామారెడ్డిలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిందన్నారు. విద్య ,ఉద్యోగ, రాజకీయాల బీసీ రిజర్వేషన్లు 29శాతం నుంచి 50శాతానికి పెంచుతామని కాంగ్రెస్‌నాయకులు హామీ ఇచ్చారని అన్నారు. బీసీ రిజర్వేషన్లు జనాభా ప్రతిపాదికన పెంచే ప్రక్రియ చేపట్టాలని, అందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలన్నారు. బీసీలంతా పార్టీలకు కులాలకు అతీతంగా ప్రభుత్వంపై ఒత్తిడీ తేవాలని కోరారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని ఆలోచన విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మల్దకల్ మండలం అధ్యక్షులు ఉలిగడ్డల గోవింద్, నరేష్, రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - గట్టు

మండలంలోని చాగదోన గ్రామానికి చెందిన నేష చిన్నఅదేప్ప అనారోగ్యం కారణంగా మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ జె.విజయ్‌కుమార్ ఆస్పత్రికి చేరుకొని ఆయన పార్థీవ దేహానికి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థి ంచారు. కుటుంబం సభ్యులకు ప్రగడ సంతాపం తెలిపారు.



ఐటీఐ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కాలేజీల్లో 2024-25, 2025-26 విద్యా సంవత్సరానికి మిగిలి ఉన్న సీట్ల కొరకు వాక్ - ఇన్ - ఇంటర్వ్యూ అడ్మిషన్లు నిర్వహించినట్లు ఐటీఐ ప్రిన్సిపాల్, గద్వాల జిల్లా కన్వీనర్ ఎస్.వీ.వీ సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్‌సీవీటీ ప్యాటన్ కింద ఇంజినీరింగ్ , నాన్ ఇంజినీరింగ్ కోర్సు లలో మిగిలిన సీట్లలో అడ్మిషన్ కొరకు iti.telangana.gov.in వెబ్సైట్‌లో ఆన్ - లైన్ ద్వారా రూ. 100/-దరఖాస్తు రుసుము చెల్లించి ఈ నెల 23వ తేదీ నుండి 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలనీ తెలిపారు. 01-08- 2020 నాటికి 14 సంవత్సరాలు నుంచి పదవ తరగతి పాస్ అయిన విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ట్రేడ్స్ వివరాలు ..

ఎలేక్ట్రిషియన్, ఫిట్టర్, డ్రాట్స్మాస్ సివిల్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, మెకానిక్ డీజిల్ - రెండు సంవత్సరాల కోర్స్, మెకానిక్, కోప - ఒక సంవత్సరం కోర్స్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు . ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తమ అప్లికేషన్ ఫారంను సీట్ కావాల్సిన కాలేజీలో ఈ నెల 25 నుంచి 28 వ తేదీ వరకు ఉదయం 11:00 గంటలలోపు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని హాజరు కావాలని పేర్కొన్నారు. తేదీ వారిగా హాజరైన విద్యార్థుల మెరిట్ ఆధారంగా కేవలం ఆ రోజు మిగిలిన సీట్లకు మాత్రమే కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పకడ్బందీగా ఇంటింటీ సర్వే నిర్వహించాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు స్పెషల్ సమ్మరీ కింద బూత్ లెవల్ అధికారులు ఇంటింటీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ ఆదేశించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సీ. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరు జాబితాపై పలు సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కు బూత్ లెవల్ అధికారి ఉండాలని, ఇంటింటీ సర్వే పకడ్బందీగా నిర్వహించి కొత్త ఓటర్ల నుంచి ఫారం 6 తీసుకోవడం, మరణించిన, శాశ్వతంగా తరలిపోయిన వారి వివరాలు ఫారం 7 ,8 లు స్వీకరించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. బూత్ లెవల్ సూపర్వైజర్లు, ఏ ఈ ఆర్ ఓ లు పక్కగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ కొరకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉంచుకొని ఈ.ఆర్.ఒ నెట్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. కొత్త ఓటర్ల ఎపిక్ కార్డులు ప్రింటింగ్ నిమిత్తం వివరాలు ఎప్పటికప్పుడు పంపించాలని ఆదేశించారు.అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ బీఎల్ఓ లు ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించి వివరాలు సేకరించాలని ఆదే శించారు. మరణించిన లేదా శాశ్వతంగా తరలిపోయిన వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు వేగ వంతం చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా ఉండేందుకు తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ నీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గ్రామీణ నీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. మంగళవారం గద్వాల కేంద్రంలోని ఎం.పీ.డీ.ఓ కార్యాలయంలో మిషన్ భగీరథ మొదటి దశ గ్రామ మంచి నీటి సహాయకుడు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మంచి నీటి సరఫరాను మెరుగుపరచడం కోసం ప్రత్యేకంగా శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు. మిషన్ భగీరథ, జల జీవన్ మిషన్ గైడ్ లైన్స్ ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సరఫరాను నిరంతరం నిర్వహించడానికి గ్రామ పంచాయతీల నుంచి ఒక్కరు లేదా ఇద్దరు వ్యక్తులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుమతితో గద్వాల జిల్లా పరిధిలో ప్రతీ మండలానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహి ంచడం జరుగుతుందని అన్నారు. మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో నీటి నాణ్యతను పెంచడం, గ్రామ పంచాయతీలకు సాంకేతిక పరిజ్ఞానం అందించడం ముఖ్యమైందని వివరించారు. ఈ శిక్షణ ద్వారా గ్రామస్థుల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలకంగా మారుతుందని గ్రామ పంచాయతీ సహాయకులకు సూచించారు. ఈ శిక్షణ టీగ్రిడ్ హైదరాబాద్ లో శిక్షణ పొందిన టీఓటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చేతిపంపుల మరమ్మతులు,ఎలక్ట్రికల్ బోర్డు, పంపు సెట్ల మరమ్మతులు, ప్లంబింగ్, పైపులైన్ మరమ్మ తులు, ఇంటి నల్ల బిగించిన ఎఫ్ ఈవీ ప్రత్యేక తలపై అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు. మొదటి దశ గద్వాల, ధరూర్, కె.టీ. దొడ్డి,గట్టు మండలాలలో సెప్టెంబర్ 24 నుంచి సెప్టెంబర్ 27వరకు జరుగుతుందని తెలిపారు. రెండవ దశలో అలంపూర్, ఉండవల్లి, ఐజా, ఇటి క్యాల, మల్దకల్ మండలాలలో అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 5 వరకు, మూడవ దశ వడ్డేపల్లి, రాజోలి మానపాడు మండలాలలో , అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 10వరకు జరగనుందని తెలిపారు. మొదటి దశ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ధరూర్ మండ లంలో కె. శ్రీధర్ రెడ్డి ఈఈ, గట్టు మండలంలో పర మేశ్వరి ఈఈ, కే.టీ దొడ్డి మండలంలో వెంకట్‌రామ్ నాయక డీ.ఈఈ తదితర సంబంధిత అధికారులు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సరఫరాకు సంబంధించిన అత్యవ సరమైన అంశాలపై అవగాహన పెంచడం, పంచా యతీ స్థాయిలో నాణ్యమైన సేవలను అందించడం, గ్రామస్తుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం ద్వారా మిషన్ భగీరథ లక్ష్యాలను సాకారం చేయడం జరుగుతుందని గ్రామ మంచి నీటి సహాయకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికా రులు, గ్రామ పంచాయితీ సహాయకులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

- అదనపు కలెక్టర్ నర్సింగరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నిరక్షరాస్యత నిర్మూలనకు, తక్కువ అక్షరాస్యత ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి. లోని తన ఛాంబర్‌లో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,న్యూ ఇండియా లిటరసీ స్కీంలో భాగంగా ప్రతి గ్రామంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అందరిని భాగ్యస్వామ్యం చేస్తూ అక్షరాస్యతను పెంపొందించడం పై జిల్లా అధికారులు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమం కింద వ్యక్తుల జీవన ప్రయాణాలను మెరుగు పరచడానికి అక్షరాస్యతతో పాటు జీవన ప్రమా ణాలను పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు. న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రామ్ ద్వారా వృత్తివిద్య కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా, నాగరికతలో కొత్త కల్పనకు దారి తీస్తుందనీ అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి, పంచాయతీ సెక్రటరీల ఆధ్వర్యంలో అంగన్వాడి, ఆశ వర్కర్లు ,వివోఏ, ఫీల్డ్ అసిస్టెంట్లను ఉపయోగించి గ్రామపంచాయతీలలో కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గద్వాల్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సనల్ వాలంటీర్లుగా పని చేయాలన్నారు. ఇరుగుపొరుగు నిరాక్షరాస్యత జాబితాను సేకరించి, వాలంటీర్లకు మ్యాచింగ్ అండ్ బ్యాచింగ్ ప్రొఫార్మాలో నమోదు చేయాలని సూచించారు. ఈ సంవత్సరం 51,703 మందిని అక్షరాసులుగా మార్చడంలో దోహదపడేలా, గతంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా నమోదైన 1,81,114 మంది నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందని అన్నారు. తక్కువ అక్షరాస్యత ఉన్న కేటిదొడ్డి, గట్టు, ధరూర్, ఐజ మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. అక్షరాస్యత అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీపీఓ శ్యాంసుందర్, డీ.ఎం.హెచ్.ఓ సిద్ధప్ప, అడిషనల్ డీఆర్డీఓ నరసింహులు, మున్సిపల్ కమిషనర్లు దశరథ్ లక్ష్మారెడ్డి, సరస్వతి, న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం జిల్లా అధికారి అనిత, జిల్లా సమన్వయ అధికారి హంపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరేవుల ఎం .కృష్ణ
- మిషన్ భగీరథ ప్లాంట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ - ధరూర్

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరేవుల ఎం .కృష్ణ డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం చింతరేవుల శివార్‌లో మిషన్ భగీరథ ఐ హెచ్ పీ కంపెనీ కింద పని చేస్తున్న కార్మికుల గత ఏడు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మిషన్ భగీరథ ప్లాంట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ఐ ఎఫ్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరేవుల ఎం .కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేరు గజ్జల కృష్ణ హాజరై మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను కాంట్రాక్టర్లు , అధికారులు పట్టించుకోవడం లేదని, గత పాలకులు వీరిని గుమస్తాలుగా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు పెంచి సక్రమంగా ఉద్యోగులకు ఈ ఎస్ఐ సౌకర్యాలు, బోనస్ కల్పించి న్యాయం చేయాలని కోరారు. 7నెలల పెండింగ్ జీతాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబ పోషణ ఎలా ప్రశ్నించారు. బోనస్ లు లేని కార్మికులు మిషన్ భగీరథ కార్మికులు మాత్రమే అన్నారు. 7 నెలల పెండింగ్ జీతాలు వేయించాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం కాంట్రాక్టర్ మోహన్ రెండు రోజుల్లో మీ జీతాలు అకౌంట్లోకి వస్తాయని, ధర్నా విరమించుకోవాలని ఫోన్‌లో చెప్పగా ఒకవేళ గురువారం సాయంత్రం లోపు కార్మికుల అకౌంట్లో అమౌంట్ జమగాకపోతే శుక్రవారం ఉదయం సమ్మె ప్రారంభం చేసుకోవచ్చని కాంట్రాక్టర్ తెలిపారని తెలిపారు. ఇందుకు కార్మికులు అంగీకరించి సమ్మె విరమించారు. ఈ కార్యక్రమంలో బీ. లక్ష్మిరెడ్డి, జీ .సురేష్ , బీ. రాములు, జంబయ్య, మౌలాలీ, శ్రీను, ప్రకాశం, హనుమంతు, హుస్సేన్ , భాష, లాలు, మహమ్మద్ భాష, జైపాల్, అశోక్, కృష్ణంరాజు, రంగన్న కిరణ్, బీమేష్ , నరసింహులు, వెంకట్, గోపాలు, కళ్యాణ్, హనుమంత్, వీరేష్, రాములతో పాటు 70మంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యాధికారుల సమావేశం ..

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ఈ నెల 25న (బుధవారం) సాయంత్రం 4-00 గంటలకు ఐడీఓసీలో జరిగే సమావేశానికి మండల విద్యాశాఖధికారులు, మండల నోడల్ అధికా రులు, కోఆర్డినేటర్స్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, రెసిడెన్సియల్ ప్రధానా చార్యులు మాత్రమే కోరిన సమాచారంతో ఉపస్థితి ఆగుటకు సూచించారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సమావేశానికి మినహాయింపు ఇచ్చినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుల తరుపున ఎంఈఓ , ఎంఎన్ఓ లు ప్రాధినిత్యం వహిస్తారనీ తెలిపారు.

నేడు గద్వాలకు మంత్రుల రాక

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలో నిర్మిస్తున్న గట్టు ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించేందుకు బుధవారం గద్వాలకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దామోదర రాజనర్సింహ,జూపల్లి కృష్ణారావు వస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు.

ఇండ్ల స్థలాలు కేటాయించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు



నవ తెలంగాణ - అలంపూర్

భీమవరం గ్రామ దళితులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు డిమాండ్ చేశారు. మంగళవారం అలంపూర్ మండల పరిధిలోని భీమవరం గ్రామంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమవరం గ్రామంలో దళితులకు ఇంటి నిర్మాణాలకు స్థలాలు లేవని, భీమవరం శివారులోని 154 సర్వే నెంబర్ లో 6 ఎకరాలు, 181 సర్వే నెంబర్‌లో ఉన్న 4 ఎకరాల ప్రభుత్వ భూమిని దళితుల ఇళ్ల నిర్మాణాల కోసం కేటాయించాలని కోరారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులు శివ, గ్రామ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,కమిటీ సభ్యులుగా రామ ంజి, నరసింహ, లక్ష్మన్న, యోహాను, పులిందర్, చిన్న నరసింహ, నరేష్, రాజశేఖర్, సురేష్, మౌలాలి, శేఖర్, లక్ష్మన్న , శేషన్న, సుంకన్న, నాగశేషులు, మద్దిలేటి, బుచ్చన్న, శివ, యోహానులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విధిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

- అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వాసంతి



నవతెలంగాణ - గట్టు

కిశోరబాలికలు విధిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వాసంతి అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మాచర్ల సెక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం మండలం చాగదోన గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వాసంతి మాట్లాడుతూ నేటి కిషోర్ బాలికలే రేపటి శక్తివంతమైన మహిళలుగా తీర్చి దిద్దలంటే మంచి పోషకాహారం.తీసుకోవాలని, రక్త హీనత నుంచి కాపాడటానికి ఐరన్ చాలా అవసరమని, ఆకుకూరలు , పాలు , పండ్లు , గుడ్లు ఆహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు. అంతేకాకుండా ఆడపిల్లలకు18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లి చేసుకోవాలని సూచించారు. గర్భిణులకు సీమంతం చేశారు. పిల్లలకు అన్నప్రసాదం, అక్షరా భ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలోని అంగన్వాడీ టీచర్లు, మహిళలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై వేపనూనె పంపిణీ

నవతెలంగాణ - గట్టు

భవిష్య భారత్ స్వచ్ఛంధ సేవా సంస్థ , మైండ్ ట్రీ ఫౌండేషన్ వారి సహకారంతో మండలంలోని, గోర్లఖాన్ దొడ్డి గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం వేపనూనెను 75 శాతం సబ్సిడీతో 40 మంది రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు వేపనూనె ఉపయోగాలు,ఏ సమయంలో పంటపై పిచికారి చేయాలనే వాటిపై వివరించారు. అలాగే గట్టు మండలంలో 12 గ్రామాలలో భవిష్య భారత్ వారు పనిచేస్తున్నారని, అన్ని గ్రామాలలో వేప నూనెను పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి తిమ్మప్ప ఏ ఈ ఓ తిరుమలేష్ , భవిష్య భారత్ సిబ్బంది వెంకటేశ్వర్లు, హరికృష్ణ, కమ్యూనిటీ ఆర్గనైజర్ పరమేష్ , ఆచారి, రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

అచ్చంపేట ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగికి జైలు శిక్ష

నవతెలంగాణ-అచ్చంపేట

బ్యాంకు ఖాతాదారుల నుంచి వారికి తెలియకుండా మోసగించి డబ్బులను డ్రా చేసుకున్న సంఘటనలో బ్యాంకు ఉద్యోగికి జైలు శిక్ష పడింది అచ్చంపేట ఎస్సై రాము తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఎస్బిఐ బ్రాంచ్ లో సీనియర్ అసోసియేట్ గా పనిచేస్తున్న భూమి రెడ్డి కిరణ్ కుమార్ తండ్రి మనోహర్ స్వస్థలం కడప జిల్లా. ప్రస్తుతం అచ్చంపేట అనే అతను 2018 సంవత్సరం నుంచి 2023 సంవత్సరం వరకు అట్టి ఎస్బిఐ ఏసీబీ బ్రాంచ్ లో అకౌంట్లు కలిగి ఉన్న అమాయకపు ఖాతా దారుల సేవింగ్ అకౌంట్ లో నుండి వారికి తెలియకుండా మోసపూరితంగా వారి ఖాతాలో ఉన్న డబ్బులను 1 కోటి 49 లక్షల 50 వేల రూపాయలను విత్ డ్రా చేసి వాటిని తన భార్య అయిన శ్రీమతి సోమాల ప్రశాంతికి, అదే బ్రాంచ్ లో ఉన్న వివిధ అకౌంట్లోకి బదిలీ చేసి అట్టి డబ్బులను తన స్వప్రయోజనాలకు వాడు వాడుకున్నాడు. ఖాతాదారులను బ్యాంకును మోసగించి నమ్మకద్రోహం చేసిన కిరణ్ కుమార్ ఉద్యోగి ఉద్యోగిపై బ్రాంచ్ మేనేజర్ ఫిర్యాదు మేరకు అచ్చంపేట పోలీస్స్టేషన్లో కేసు నమోదు చేశారు.ఇట్టి వ్యక్తిని మంగళవారం తేదీ 24.09.2024 అచ్చంపేట సిఐ జి.రవీందర్ అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచారు. అచ్చంపేట న్యాయమూర్తి నిందితునికి రిమాండ్ విధించగా జైలుకు తరలించినైనది.

ధర్మా టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏవోకు వినతి



నవతెలంగాణ- బిజినేపల్లి

నాగర్‌కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటు విషయమై ప్రభుత్వం పునరాలోచన చేయాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలని, 317 జీవో ద్వారా నష్ట పోయిన టీచర్స్ న్యాయం చేయాలి,13 జిల్లాలలో ఆగి పోయిన స్పౌసు సమస్యను పరిష్కరించాలి, ఉపా ధ్యాయులకు హెల్త్ కార్డు జారీ చేయాలని, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, కేజీబీవీ గురుకుల మోడల్ స్కూల్లో యాజమాన్యాల కింద నడుస్తున్న ప్రభుత్వ విద్యా సంస్థలలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిం చాలని ధర్మా టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఏవోకు వినతిపత్రం అందజేశారు.ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుడిపల్లి నిరంజన్, ప్రధాన కార్యదర్శి కూరాకుల ఆంజనేయులు, గౌరవ సలహాదారు కొంగరి జానయ్య.. కోశాధికారి మిద్దె సైదులు, సభ్యులు ఆంజనేయులు తిరుపతయ్య, కోటయ్య, రాజ వర్ధన్ రెడ్డి, భీముడు, ప్రభాకర్ పాల్గొన్నారు

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కందనూలు : నాగర్‌కర్నూలు పట్టణంలో జై పరశు రాం బ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉత్తమ ఉపాధ్యా యులుగా నాగర్ కర్నూల్ జిల్లా నుండి ఎంపిక అయిన పి.రఘురామ్ రావు, టి. రాజశేఖర్ రావు ,జిల్లా స్థాయిలో ఈ సంవత్సరం ఎంపిక అయిన జి.మురళీమోహనాచారి గత సంవత్సరం ఎంపిక అయిన కె.ప్రమోద్ కుమార్‌లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ జిల్లా విద్యాశాఖ పరీక్షల నిర్వహణ అధికారి పి.రాజశేఖర్ రావు, భరత్ కుమార్, జి.మురళీధర్ రావు, పి.జగన్ మోహన్ రావు, ప్రకాష్ శర్మ, శ్రీనివాస శర్మ, లక్ష్మీ కాంతారావు, గోపాలకృష్ణ, రమాకాంతరావు, సంతోష్, మురళిధర్, ప్రదీప్, రాధిక తదితరులు పాల్గొన్నారు.



బాల్య వివాహాలకు దూరంగా ఉండాలి

-కేజీబీవీ,యస్ ఓ,జ్యోతి



నవతెలంగాణ-కొల్లాపూర్

బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, బాల్య వివాహాలను నిరోధించడం సామాజిక భాధ్యత అని కేజీబీవీ,యస్ ఓ,జ్యోతి అన్నారు. మంగళవారం కొల్లాపూర్ కేజీబీవీ పాఠశాల లో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యం తో కోనేర్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు లేని భారతదేశం కోసం ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మా కుటుంబంలో గాని, మా గ్రామంలో గాని, మా పట్టణంలో గాని బాల్య వివాహాలను నిరోధించడం, నా సామాజిక బాధ్యతగా గుర్తించి పనిచేస్తాను. 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి మరియు 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయకూడదన్నారు. అది చట్ట ప్రకారం నేరం. దీనికి గాను రెండు సంవత్సరాల జైలుశిక్ష, లక్షరూపాయల జరిమానాతో పాటు దీనిలో భాగమైన అమ్మాయి, అబ్బాయి, వారి తల్లిదండ్రులు, బంధువులు, పెళ్ళి నిర్వాహకులు, మద్దతుదారులు అందరూ శిక్షింపబడతారు. బాల్య వివాహాల వల్ల వారి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత లేక వారి భవిష్యత్తు జీవితంలో ఎన్ని రకాల నష్టాలు జరుగుతాయో వాటిగురించి తెలియజేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు నాకు తెలిసినా, నేను చూసినా వెంటనే సంబంధిత అధికారులకు అనగా "చైల్డ్ లైన్" 1098 కి, పోలీస్ శాఖ-100కు, కోనేరు కోనేర్ సంస్థ వారికి, గ్రామకార్యదర్శికి, తహసిల్దారుకు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారికి, సిడిపిఒ, బిబిఎ హెల్ప్ లైన్ నెంబరు 18001027222 వారికి, అంగన్వాడి వర్కర్లకు, పాఠశాల టీచర్లకు, ప్రజాప్ర తినిధులకు తక్షణమే సమాచారం అందిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఈ కార్య క్రమం లో కోనేర్ సంస్థ కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్ కే జీ బి వి, యస్ ఓ,జ్యోతి, ఉపాధ్యాయులు రాధిక. వెంకటమ్మ. రుక్షన. సైలెజ, అరుణ, రమాదేవి. గీతా. తది తరులు పాల్గొన్నారు.

దేవుని పడకల్ గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయని గ్రహించి ప్రజలం దరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామంలో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్‌లి మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో లి207లి మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలి పారు.

కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ గ్రామ మాజీ ఎంపీటీసీ మూడవత్ రఘు నాయక్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, పెట్ కుమ్మరి మల్లేష్, వెంకటేష్, గణేష్, లింగయ్య, స్వామి గౌడ్, సత్యం నర సింహ, జంగయ్య, విజయ్ కుమార్, జంగ ‌య్య, లక్ష్మయ్య, యాదయ్య, బాల కిష్టయ్య, అంజయ్య, రవి, దేవేందర్, మహేష్, రాజు, సాయి నాయక్, అశోక్ గౌడ్, బుచ్చిబాబు, వినోద్ కుమార్, శ్రీశైలం, అఖిల్, ఆశ వర్కర్లు పత్రికా మిత్రులు గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ- కందనూలు

ప్రజాభిప్రాయం మేరకు రేషన్ షాపుల్లో జనవరి నుంచి సన్నబియ్యం అందించుటకు నిర్ణయించినందున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. రేషన్ డీలర్లకు గౌరవవేతనం రూ: 5000/- అందించి కమిషన్ పెంచే ప్రతిపాదనను అమల్లోకి తెచ్చేలా ముఖ్యమంత్రి పౌరసరఫరాల శాఖా మంత్రికి నివేదించి. మా సమస్యల పరిష్కరానికి సహకరించాల్సినదిగా విజ్ఞప్తి చేశారు. మన ప్రజా ప్రభుత్వం మానిఫెస్టోలో ప్రకటించినట్లు రేషన్ షాపులలో జనవరి- 2025 నుంచి సన్న బియ్యం ఇవ్వనున్నట్లు క్యాబినెట్ నిర్ణయించడం పట్ల నియోజకవర్గ రేషన్ డీలర్ల పక్షాన తమరి ద్వారా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాదిక్ పాషా వివిధ మండలాల డీలర్లు పాల్గొన్నారు.



బీసీలు రాజకీయాల్లో తమ వాటాను సాధించుకోవాలి

- బీసీల ఐకమత్యంతో సాధించుకోవాలి...
- బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి..

నవతెలంగాణ కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున బీసీ కార్యాలయంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఐకమత్యంతో పోరాడి బీసీలు రాజకీయాల్లో తమ వాటాను సాధించుకోవాలని అన్నారు, తెలంగాణలో బీసీ చైతన్యం మొదలైందని, బీసీలంతా సంఘటితమవుతున్నారని చెప్పారు, ఆర్థిక,రాజకీయ, సామాజిక రంగాల్లో బీసీలు తన వాటాను



సాధించుకునే దాకా ఉద్యమించక తప్పదని అన్నారు, ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచాలని, ఈరోజు రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమం కొనసాగుతుంది, బీసీల జనాభా 60శాతం శాతం ఉంటే రిజర్వేషన్లు మాత్రం 18 శాతం నుండి 23శాతం దక్కుతున్నాయి, దీన్నిబట్టి జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్లు పొందని కులాలు బీసీ కులాలు మాత్రమే, బీసీలు కూడా చట్టబద్ధంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కావాలంటే బీసీ కులాల లెక్కలు ఉంటేనే గౌరవ కోర్టులు చెబుతున్నవి, విద్యా, ఉద్యోగాలలో అలాగే రాజకీయ రిజర్వేషన్లలో బీసీలకు మన వాటా మనకు దక్కాలంటే బీసీ కులాల డేటా కావాలి, అందుకే మనం ఎంతో తేలాలని మన లెక్కలు తీయాలని డిమాండ్ చేస్తున్నాము అని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి అన్నారు.

గుట్కా మసాలాకు యువత దూరంగా ఉండాలి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

గుట్కా పాన్ మసాలాలకు యువత దూరంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి ఇస్మాయిల్ కళాశాల విద్యార్థులకు సూచించారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టొబాకో ఫ్రీ యూత్ క్యాంపియన్ లో భాగంగా కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ టొబాకో గుట్కా పాన్ పరాగ్ దర్జా లాంటి పదార్థములు తీసుకున్నట్లయితే నోటి క్యాన్సరు గొంతు క్యాన్సరు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వాటిని వాడకుండా యువత జాగ్రత్తగా ఉండాలని సూచించరు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది ఫార్మసిస్ట్ బాలరాజ్ సూపర్వైజర్ ముని కుమారి ఎన్ ఎమ్ చంద్రకళ ఆశా కార్యకర్తలు వున్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -కొల్లాపూర్

కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మంత్రి జూపల్లి కృష్ణారావు గారి అభిమాని సంగెం కాలి నరాల్లో రక్తం గడ్డ కట్టుక పోవడంతో హైదరాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలు సుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు గుండ్రాతి కిరణ్ తేజ గౌడ్ తక్షణమే ఆసుపత్రికి చేరుకొని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యకర్తలకు అండగా ఉంటారని తెలియజేస్తూ తక్షణ సహాయంగా ఆర్థికంగా సహకారం అందించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సేవా పథక ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ బిజినేపల్లి

మండలంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల (అటానమస్) పాలెం నందు జాతీయ సేవా పథకం దినో త్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగం గా ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ,యూనిట్ 2 వాలంటీర్లు కళాశాల ఆవరణలో వ్యర్థ పదార్థాలను ప్లాస్టిక్ ను సేకరించి పరిసరాలను శుభ్రపరిచి వారి సామాజిక సేవ స్పృహను చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు విద్యార్థులను ఉద్దేశించి ఈ జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం1969 అక్టోబర్2న గాంధీ జయంతిని పురస్కరి ంచుకొని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చెందడంతో పాటు సామాజిక బాధ్యత ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్ద బడ తారని తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సుష్మా ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అధికారి డాక్టర్ సి నాగరాజు ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 అధికారి డి శివ అధ్యాపక బృందం రాధ,స్వప్న, నాగలింగం, వెంకటేష్, రమేష్, ప్రకాష్ మనోజ్, ప్రవళిత, రమ్య అధ్యాపేకతర బృందం కవిత, కురుమయ్య, బాలస్వామి, అక్బర్, నగేష్ పాల్గొన్నారు

నవతెలంగాణ

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో మంగళవారం రాత్రి శ్రీవాణి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు డీకే అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న సర్వ శిక్ష అభియాన్ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీ డీకే అరుణ గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి కాంట్రాక్టు పద్ధతి పైన విధులు నిర్వహిస్తున్నమని, జీతాలు పెంచడం లేదని, సరైన జీతాలు ఇవ్వడం లేదని తెలిపారు. కార్యక్రమంలో సిఆర్పి సౌమ్య, వెంకటేశ్, పరమేష్, పాల్గొన్నారు.

చెర్కూర్‌లో పోషక ఆహార వారోత్సవాలు..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ చౌదర్ పల్లి ,పలుగు తండా ,నారాయణ పూర్ , గణ్య బాగు తండా , సంద్రల గడ్డ తండా , రఘాయి పల్లి తండా, నారాయణ పూర్ తండాల అంగన్వాడి టీచర్లు మంగళ వారం ఐసీడీఎస్ చెర్కూరు సెక్టార్ ఆధ్వర్యంలో పోషక హార వారోత్సవాలు నిర్వహించారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు లక్ష్మమ్మ, చంద్ర కళ, సరోజ, కమల, జ్యోతి, చిన్ని, జ్యోతి, జయకుమారి, గర్భిణీలు,బాలింతలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ అభియాన్ మాస మహోత్సవాలు

వంగూరు : పోషణ మాసం సందర్భంగా పోషణ మాసం ప్రోగ్రాం వంగూరు మండలము వంగూరు సెక్టార్లో సిడిపిఓ భాగ్యమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణి బాలింతలు చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సుధాకర్ హెల్త్ సూపర్వైజర్ వెంకట రాములు సూపర్వైజర్ దేవమ్మ ప్రాజెక్టు సూపర్వైజర్స్ ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్స్ ఉమారాణి నిర్మల ఆశావాళ్లు తదితరులు పాల్గొన్నారు.

మెలుకువలు పాటించాలి మామిడి రైతులు అధిక దిగుబడులు పొందాలి.

- జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమలఅధికారి కే.జగన్.

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మామిడి రైతులు మామిడి తోటల పెంపకంపై మెలుకు వాళ్లను పాటించాలని జిల్లా ఉద్యానవన , పట్టు పరిశ్రమ అధికారి కే జగన్ రైతులకు సూచించారు. మండలం పరిధి లోని చెన్నపు రావు పల్లి గ్రామంలో మంగళవారం జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు నెలవారీగా చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను ఎంపిక చేశారు. ఉమ్మడి జిల్లాలో సుమారుగా 57 వేల ఎకరాలలో మామిడి తోటలు సాగు అవుతున్నాయని. అందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను మెగా క్లస్టర్ గా కేటాయించిందన్నారు. దేశవ్యాప్తంగా 53 ఉద్యాన క్లస్టర్లను గుర్తించగా, పైలట్ బేసిస్ లో మహబూబ్ నగర్ జిల్లాను ఎంపిక చేసుకొని ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీ కన్న జగన్, కొల్లాపూర్ డివిజన్ ఉద్యాన అధికారి ఎం లక్ష్మణ్ , ఏరియా మేనేజర్ రాకేష్, చంద్రశేఖర్, అజయ్, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ధరణి పోర్టల్లో పెండింగ్ దరఖాస్తులను 30లోగా పరిష్కరించాలి

- ధరణి పోర్టల్లో పెండింగ్ దరఖాస్తులను రానున్న సోమవారం నాటికి పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ- కందనూలు

ధరణి పోర్టల్లో పెండింగ్లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను రానున్న సోమవారం లోగా పరిష్కరించాలని ఈ విషయంలో తాహసిల్దార్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆర్డీవోలు తహసిల్దార్లు, తో ధరణిపై సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మంగళ వారం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్లో భూములకు సంబంధించిన దరఖాస్తులు, పెండింగ్ మ్యూటేషన్స్, ఆధార్ సీడింగ్, సక్సేషన్, ప్రొహిబిటరీ ప్రాపర్టీ తదితర అన్ని రకాల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆర్డీవోలు ఎమ్మార్వోలను కలెక్టర్ ఆదేశ ించారు. ముఖ్యంగా సీఎం ప్రజావాణి, ప్రజావాణి కోర్టు కేసులు అంశాలపై వచ్చే దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే స్పెషల్ ట్రిబ్యునల్కు సంబంధించిన అంశాలు, కోర్టు కేసుల విషయంలో ప్రొసీజర్ (పద్ధతి) ప్రకారం వీటిని వీలైనంత త్వరగా పరిష్కరి ంచాలని తెలిపారు. ధరణిలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ధరణి పోర్టల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన చెయ్యాలని కలెక్టర్ వివరించారు. అదేవిధంగా రెవెన్యూకు సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రతిరోజు రెవెన్యూ ధరణి సమస్యలపై ఉదయం 10:30 గంటలకు సమగ్ర సమాచారాన్ని వెల్లడించాలని ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా పరిశీలన జరపాలని ఆర్డీఓలకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు సురేష్, శీను, మాధవి, నాగరాజు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, యూసుఫ్ అలీ,మునూరుద్దీన్ తాహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్ల సమస్యను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-ఆత్మకూర్

అమరచింత పట్టణంలో మండల తహసీ ల్దార్ కార్యాలయం దగ్గర మంగళ వారం 500 సిలిండర్ల సబ్సిడీ ప్రిసైడింగ్ పత్రాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు పట్టణంలోని దుంపాయి కుంటలో గల ప్లాట్ల సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1996 నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం ప్లాట్లను మంజూరు చేసిందని కానీ పొజిషన్ చూపెట్ట లేదన్నారు. గత ఎన్నికల సందర్భంలో కూడా ఈటీవీ ప్రస్తావని తీసుకు రావడం జరిగిందని కావున ఇట్టి విషయంపై శ్రద్ధ తీసుకొని ,ఇట్టి ప్లాట్ల సమస్య పరిష్కరించాలని కోరారు. ఇటి కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోపి, ఎస్.అజయ్, సీపీఐ(ఎం) నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశాఖ సిబ్బంది కి ఘనంగా సన్మానం

బిజినేపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుర్వేద వైద్యశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన పలువురు ఆరోగ్య సిబ్బందికి మంగళవారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా సన్మా నించారు. నర్సింగ్ ఆఫీసర్ మానస, మహిళ ఆరోగ్య కార్య కర్త కే.మంగ,ఆయుర్వేదిక్ ఫార్మ సిస్ట్ పి.మురళి కృష్ణ గౌడ్ లకు,బదిలీ పై ఇక్కడికి వచ్చిన ఆరోగ్య విస్తీర్ణ అధికారి అశోక్ కుమార్, ఆరోగ్య సూపర్వైజర్ కే.గంగ, ఆయుర్వేద వైద్యాధి .కారి డాక్టర్ హజరత్హుద్,ఆయుర్వేద ఫార్మ సిస్ట్ వెంకట స్వామి, సీనియర్ అసిస్టెంట్ అవ నిజ లను వైద్యాధి కారి డాక్టర్ ఎం. శివ కుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో సూపర్వైజర్ అశోక్,ల్యాబ్ టెక్నీషియన్ ఆంజనేయులు,హెల్త్ అసిస్టెంట్ యాదగిరి, మహిళా పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి..

- చెత్తను బయట వేస్తే.. జరిమానా తప్పదు..
- అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్...



నవతెలంగాణ-బాలానగర్

తడి, పొడి చెత్తను వేరు చేసి ఇళ్ల దగ్గరే గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు అందజేయాలని... చెత్తను బయట పడవేస్తే జరిమానా విధించడం తప్పదని జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. మంగళవారం రాజాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ వ్యర్థాల నుండి వివిధ రకాల వస్తువులు తయారు చేసే విధానం మహిళా సమాఖ్య సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తడి, పొడి చెత్తపై ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో రెండు రకాల చెత్తను తప్పనిసరిగా వేరు చేస్తేనే దాన్ని మళ్లీ ఉపయోగంలోకి తెచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. చెత్తను డ్రైనేజీ, మోరీ, బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాలబారిన పడతారని అన్నారు. చెత్తను బయట పడవేసే వారికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మచ్చేందర్, ఎంపీవో వెంకట్రాములు, పంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వర్, అంగన్వాడి సూపర్ వైజర్, ఏపీఎం , అంగన్వాడీ టీచర్లు, వివోఏ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం: ఎమ్మెల్యే

ఆత్మకూరు : అమరచింత మండల పరిధిలోని నాగల్ కడ్మూర్ గ్రామంలో మంగళ వారం ఉదయం సీసీ కెమెరాల ఏర్పాటు అభినంద నీయమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సీసీ కెమెరాల ప్రారం భోత్సవం 500 రూపాయలకే సిలిం డర్ల సబ్సిడీ పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు అభినంద నీయమని పేర్కొన్నారు. రైతు రుణ మాఫీ గ్రామంలో 342 మందికి రైతుల రుణ మాఫీ అయినట్లు ఆయన పేర్కొ న్నారు. అక్టోబర్ 2 నుండి కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభం :



అక్టోబర్ 2 నుండి కొత్త రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారం భమవుతుందని ఆయన పేర్కొ న్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిష నర్ నజీర్, మున్సిపల్ చైర్మన్ మంగ మ్మ నాగ భూషణం గౌడ్, వైస్ చైర్మన్ గోపి, కౌన్సిలర్ విజయరాములు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కే. నాగరాజు గౌడ్ మండల అధ్యక్షు లు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, జిల్లా నాయ కులు అయిభ్ ఖాన్, ఎస్.సి. సెల్, బీసీసెల్ నాయకులు లబ్ధిదారులు మండల తహసీల్దార్ రమేష్ రెడ్డి ఎంపీ డీవో శ్రీనివాసులు ఆత్మకూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ అమరచింత ఎస్సై సురేష్ కానిస్టేబుల్ రాములు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆత్మకూరు పర్యటన రద్దు..

వివిధ కార్యక్రమాల ఆత్మకూరు మండలంలో పట్టణంలో ఉన్నప్పటికీ అనారోగ్య కారణాలతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అమరచింత పట్టణంలో జరిగిన కార్యక్రమాలు పూర్తిచేసుకుని తిరిగి మక్తల్ నియోజకవర్గం కేంద్రానికి వెళ్లారు.

హైడ్రామానా,అత్యవసరమా!!

అక్రమాలు – అన్యాక్రాంతాలు
దీర్ఘకాల భూఆక్రమణ చక్రవ్యూహాలు
ధనార్జనే లక్ష్యంగా తెరచుకున్న
వ్యాపార ద్వారాలు
ప్రభుత్వాల అసమర్ధతే
అవినీతి బీజాంకురం
దశాబ్దాలుగా నిరాటంకంగా
ఆగని ఆక్రమణలు
అధికారం కనుసన్నల్లో
అక్రమార్కుల భూస్వాహాలు
కోట్లు కొల్లగొట్టిన
దళారుల దారుణాలు
వైఫల్యం పాలైన
నిర్వీర్య ప్రభుత యంత్రాంగం
'హైడ్రా' శస్త్రచికిత్స
దీర్ఘకాలిక వ్యాధిని నిర్మూలించగలదా?
హైడ్రా ముసుగులో విషం
చిమ్మే సర్పాలు'రాజకీయం'నిర్దేశించే
మాయాజాలం కాదు కదా!
కారాదు దీన జనుల బ్రతుకుల్ని
ఛిద్రం చేసే శస్త్రాలు
విలక్షణ సంస్కరణ
పురోగమనం –
దారి తప్పని ఆదర్శవాదం
ఒక్కంతా
ఆవహించిన రాజకీయకాలుష్యం
హైడ్రావతారం హైదరాబాద్
కొక వరమా? శాపమా?

.లక్ష్మణ్ గౌడ్9704930539
మహబూబ్ నగర్

నిర్లక్ష్యం నీడలాగా

నిష్క్రియలు వేటలా,
సమస్యలు ఉన్న చోట,
విప్లవం వెన్నెలై ఉండదా.
పాఠశాల నిర్వహణ కరువు,
సౌకర్యాల దారి తెరువు,
వాగ్దానాలు వర్ణంలా,
వాస్తవం రాతియై నిలిచిందంట.
ప్రభుత్వం వాగ్దానాలు మోసమంట,
గురుకుల విద్యార్థుల కన్నీటి గోసంట ,
ప్రభుత్వం నిర్లక్ష్యం
నవ్వులే పండిస్తుందంట,
నెత్తిన నీడలే నిలిపిందంట.
పల్లె పల్లె నుండి కదులుతున్నాం,
పదవ తారీకు పట్నం వస్తున్నాం,
ప్రజా దర్బార్ పావులు కదుపుతాం,
పాలకుల పని పడతాం,
విద్యా ఉపాధికై కొట్లాడుతాం.

భరత్, మహబూబ్ నగర్
9705985813

కవిత కోసం కాదీకవిత

ప్రభవించిన సుప్రీం తీర్పుల్లో వెలుగులు
న్యాయ వ్యవస్థ పటిష్ఠ
పునాదుల ప్రతీకలు
వ్యవస్థలన్నీ అవస్థల
పాలై అరణ్యరోదనలైతే
ఆత్మవిశ్వాసం
పాదుకొలిపే ఆశాకిరణంలా
ఝళిపించిన కొరడా
మందమతుల అజ్ఞానంపై
తెరదించిన శుభపరిణామం
చట్టసభలన్నీ పాక్షికతల రోతలు
గూడచార విషవలయాలన్నీ
గూడుపుఠాణీల పాలైనా
వాదోపవాదాలు వితండవాదాల పాలైనా
దారితప్పిన రాజకీయం
అరాచకం పాలైనా
అధికార దాహం అక్రమాల పుట్టలో
విష నాగులు బుస కొట్టిన వేళలో
నిజ నిర్ధారణల 'రాజ్యం'
మానవాళి ఆశించే నేటి తారక మంత్రం

కె. లక్ష్మణ్ గౌడ్
మహబూబ్ నగర్
చరవాణి : 9704930509